



2వ పేజీలో..

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట, డిసెంబర్ 06, ప్రభాతవార్త:
గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి కోడ్ అమలులో ఉన్నందున ప్రతి


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 08, డిసెంబర్ 2025 | 16 పేజీలు


**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల వేడిలో పల్లెలు మరిగిపోతున్నాయి. ఉపసంహరణ నామినేషన్లకు నేటితో తెరపడుతుండగా, ప్రతి గ్రామంలోనూ నువ్వా.. నేనా..!అనే పోటీభావనే ప్రధాన చర్చ. ప్రచారంతో రాత్రింబవళ్లు జోష్ పెంచుతున్న అభ్యర్థులుఓటరుల గడప వద్ద ప్రత్యక్షమై ఓట్లను కోరి సవాళ్లను విసురుతున్నారు. తొలి ,మలి విడత జరగనున్న పోలింగ్ లో పోటీలో ఉన్న అభ్యర్థులను అధికారులు అధికారికంగా ప్రకటించి అభ్యర్థులకు గుర్తులను కేటాయించారు . తుది విడత ఎన్నికలు జరగనున్న గ్రామపంచాయతీలో పోటీ చేయడానికి నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరణ చేసుకోవడానికి సోమవారం మధ్యాహ్నం వరకు గడువు ఉండడంతో సాయంత్రం కల్లా పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాలను విడుదల చేసి అధికారులు ఎన్నికల గుర్తులను ప్రకటించనున్నారు.




2 లో..

# నువ్వా.. నేనా..

- పోటాపోటీ ప్రచారంతో హోరెత్తుతున్న పల్లెలు
- తుది అంకానికి చేరిన అభ్యర్థుల ప్రకటన
- తొలి విడత పోలింగ్ ఏర్పాట్లను సిద్ధం చేస్తున్న ఎన్నికల అధికారులు
- తొలి విడత జిల్లాలో 137 సర్పంచి స్థానాలకు 397 మంది అభ్యర్థులు
- మలి విడతలో 140 సర్పంచ్ స్థానాలకు బరిలో నిలిచిన 384 మంది అభ్యర్థులు
- తుది విడతలో 124 సర్పంచ్ స్థానాలకు 602 మంది అభ్యర్థులు పోటీలు

## నేటితో తెరపడనున్న నామినేషన్ల ఉపసంహరణ గడువు

### నేటితో ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ

యాదాద్రి భువనగిరి జిల్లాలో తొలి విడత ఎన్నికలు జరగనున్న గ్రామపంచాయతీలో సర్పంచ్ వార్డు స్థానాలకు పోటీపడి నామినేషన్లను దాఖలు చేసిన అభ్యర్థులు విత్ డ్రా చేసుకునే గడువు నేటితో ముగియనుంది .కొన్ని చోట్ల పార్టీ పెద్దల ఒత్తిళ్లతో అభ్యర్థులు వెనక్కి తగ్గగా, మరికొన్ని చోట్ల కుటుంబ కోణం, కుల సంఘాల మద్దతు లెక్కలు వేసుకుంటూ నిర్ణయాలు మారే అవకాశాలు లేకపోలేదు.ప్రతి మండల కార్యాలయం ముందూ ఉదయం నుంచే జనం రద్దీ, చివరి నిమిషం వరకూ చర్చలు , ఒప్పందాలు ,మాటల యుద్ధాలు



# పెరిగిన..చలి

చలి తీవ్రత పెరిగింది. పగటి ఉష్ణోగ్రతలు పడిపోవడంతో రాత్రిపూట కూడా ఉష్ణోగ్రతలు మరింత తగ్గి చలితో జనం బెంబేలెత్తు తున్నారు. రాత్రి వేళల్లో 12 డిగ్రీల సెల్సియస్ ఉష్ణో గతలు నమోదయ్యాయి. చలి తీవ్రతతో జనజీవనం అస్తవ్యస్తంగా తయారయింది. ఉదయం 9 గంటల తర్వాతే చలి తీవ్రత తగ్గుతుంది. సాయంత్రం ఐదు గంటలు దాటగానే చలి మొదలవుతుంది. దీంతో వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లినవారు చీకటి పడే లోపు ఇంటి ముఖం పడుతున్నారు. ద్విచక్ర వాహనాలను రాత్రి సమయాల్లో నడపలేని పరిస్థితి నెలకొంది. చలి మంటలు వేసుకుంటున్నారు. నడిగూడెం, ప్రభాతవార్త



2 లో..

వెచ్చదనానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఉదయం వేళల్లో మంచు కూడా కురుస్తుంది. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని పరిస్థితి నెలకొంది. ఒకవైపు చలి మరోవైపు మంచు ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తుంది. షట్టర్లు, మంకీ క్యాపులు ధరించి బయటికి వెళ్తున్నారు. ముఖ్యంగా పూరి గుడిసెల్లో, రేకుల గృహాల్లో ఉంటున్నవారు చలికి తట్టుకోలేకపోతున్నారు. రెండు మూడు దుప్పట్లు కప్పుకొని నిద్రించాల్సిన పరిస్థితి ఏర్పడింది.



2 లో..

### పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించిన

# కలెక్టర్ హనుమంత్‌రావు

యాదగిరిగుట్ట, డిసెంబర్ 07,ప్రభాతవార్త:
గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత పోలింగ్ జరిగే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మొదటి విడత పోలింగ్ జరిగే ఆరు మండలాల్లో భాగంగా యాదగిరిగుట్ట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లను గుర్తించి వారికి బ్యాలెట్ పేపర్ ఇవ్వాలని తిరిగి సదరు ఓటరు తన ఓటు బ్యాలెట్ పేపర్ ను బాక్సులో వేసే వరకు పిఓలు గమనించాలన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బాగంగా ఈ నెల 11న

## నువ్వా.... నేనా..!

**(మొదటి పేజీ తరువాయి..)**

కొనసాగుతున్నాయి

**మొదటి విడత పోలింగ్‌కు అధికారుల అప్రమత్తత...**

జిల్లా వ్యాప్తంగా మొదటి విడతలో ఓటింగ్ జరిగే 137 సర్పంచి స్థానాలకు 397 మంది, 10:40 వార్డు స్థానాలకు గాను 2436 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇప్పటికే 16 సర్పంచ్ స్థానాలు, 243 వార్డు స్థానాలు తొలి విడత ఏకగ్రీవంగా ఎన్నిక అయినాయి .ఎన్నికల అధికారులు మరింత కచ్చితత్వంతో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఈనెల 11న ఎన్నికలు జరగనుండడంతో ఎన్నికల నిర్వహణలో పాలుపంచుకునే పోలింగ్ సిబ్బంది సైతం పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించే పనులు పూర్తి చేసే దశలో ఉన్నారు. వెహికల్ చెకింగ్ ముమ్మరం, పల్లెల్లో ఉన్న సున్నిత గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టిమద్యం,ధన పంపిణీలపై కట్టడికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

**మల్లివిడతలో పోటీ ఉత్కంఠ...**

రెండో విడతలో 140 సర్పంచ్ స్థానాలకు 384 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అదే 1161 వార్డు స్థానాలకు గాను2752 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇప్పటికే 10 గ్రామపంచాయతీలు , 171 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి .ఈనెల14న పోలింగ్ నిర్వహించే పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు .

**తుది విడతలో హోరాహోరీ పోరు..**

మూడో విడతలో 124 సర్పంచ్ స్థానాలకు 602 మంది, 1000 86 వార్డు స్థానాల గాను 28 11 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ప్రస్తుతం తుదివిడత యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎన్నికల జరగనున్న అడ్డగూడూరు మండలంలో 17 గ్రామపంచాయతీ స్థానాలకు 89 మంది అభ్యర్థులు, 150 వార్డు స్థానాలకు గాను397 మంది ,చౌటుప్పల్ మండలంలో 26 సర్పంచ్ స్థానాలకు గాను 101 మంది అభ్యర్థులు ,236 వార్డు స్థానాలకు 627 మంది అభ్యర్థులు, గుండాల మండలంలో 20 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు 96 మంది అభ్యర్థులు, 182 వార్డు స్థానాలకుగాను 423 మంది అభ్యర్థులు ,మోటకొండూరు మండలంలో 20 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు 79 మంది అభ్యర్థులు, 170 వార్డు స్థానాలకు గాను 400 మంది అభ్యర్థులు, మోత్కూరు మండలంలో 10 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 73 మంది అభ్యర్థులు ,88 మంది వార్డు స్థానాలకుగాను 252 మంది అభ్యర్థులు, నారాయణపురం మండలంలో 31 మంది సర్పంచ్ స్థానాలకు గాను 164 మంది, 266 వార్డు స్థానాలకు గాను 712 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు .జిల్లాలో మూడో విడత 124 సర్పంచ్ స్థానాలకు గాను 602 మంది అభ్యర్థులు బరిలో ఉండగా 1086 వార్డు స్థానాలకు గాను 2811 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడానికి నేటి మధ్యాహ్నం వరకు అవకాశం ఉండడంతో బరిలో ఉన్న అభ్యర్థుల సంఖ్య తగ్గుముఖం పట్టే అవకాశం సైతం లేకపోలేదు. ఇదిలా ఉంటేపాత గ్రూపు రాజకీయాల ప్రభావం,చరిత్ర కలిగిన పంచాయతీలలో ఘర్షణాత్మక పరిస్థితులు,మొదటి, రెండో విడతల ప్రచారం అనుభవంతో అభ్యర్థుల వ్యూహాల్లో పెద్ద మార్పులు జరిగే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తుంది.కొన్ని చోట్ల అభ్యర్థులు 'వాక్ త్రూ మోడ్' ప్రచారం, మరికొన్ని చోట్ల బైక్ ర్యాలీలు , వినతిపత్రాల సేకరణ పద్ధతులు మారుతున్నాయి. ఎక్కడో ఏకగ్రీవం.. ఎక్కడో ఎట్టిపరిస్థితుల్లో పోరు జరుగుతుందో నేటి సాయంత్రం తర్వాత స్పష్టత రానుంది. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో సుమారుగా 45 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం పతాకాలు ఎగరేస్తే, మరికొన్ని చోట్ల స్వతంత్రుల దూకుడు వివిధ పార్టీల మద్దతుతో పోటీలో నిలిచిన అభ్యర్థుల సైతం తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు .మేము పార్టీ కంటే గ్రామ అభివృద్ధి ముఖ్యం అంటున్న స్వతంత్రులుసర్పంచ్ పీఠాలపై నేరుగా ప్రభావం చూపుతున్నారు.ఓటర్లు ఈసారి ఇస్తున్న సంకేతాలు స్పష్టంగా ఉండటంతో అభ్యర్థులు ఒత్తిడిలో ఉన్నారు:నీటి సమస్య ఎప్పుడు పరిష్కారం చిన్నకాలువలు, రోడ్లు ఎప్పుడు?పింఛన్లు, సంక్షేమ పథకాలలో రాజకీయ జోక్యం తగ్గించాలనే డిమాండ్లు ప్రజల మంచి వినపడుతున్నాయి.ఫేస్‌బుక్ పేజీలు, వాట్సాప్ గ్రూపులు, యూట్యూబ్ ప్రచార వీడియోలు గ్రామస్థాయిలో ఎన్నికల దిశ మార్చుతున్నాయి., పోలీస్, ఎక్సైజ్ శాఖలు సంయుక్తంగా ప్రత్యేక పర్యవేక్షణ గ్రామాల్లో కొనసాగుతుంది'. నువ్వా..నేనా!'ను నిర్ణయించేది గ్రామాల ఓటర్లు. పల్లె రాజకీయాల్లో ప్రతి ఇంటి గుమ్మం ఓ శక్తిగా మారింది.స్పందన, అసంతృప్తి, అభివృద్ధి వాగ్దానాలు,ఇవి మూడు కలిసే ఈ సారి ఎన్నికలను అత్యంత ఆసక్తికరంగా మారించాయి. ఉపసంహరణతో నేటి రాత్రే అభ్యర్థుల ఫైనల్ లిస్ట్ స్పష్టమవుతుందే కాని!!విజేత ఎవరో గ్రామస్తుల నిర్ణయం డిసెంబర్ 11, 14 ,15 తేదీల్లో జరగనున్న పోలింగ్ లో వెల్లడి కానుంది.

## పెరిగిన చలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఫ్యాన్లు, ఏసీలు, కూలర్లు మూలన పెట్టారు. విద్యుత్ వినియోగం కూడా తగ్గింది. మరో నాలుగు రోజులపాటు చలి తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ పేర్కొంది. దీంతో ప్రజలు జాగ్రత్త పడుతున్నారు. మరో రెండు నెలల పాటు చలికాలం ఉండడంతో చలితో ఇబ్బందులు తప్పవు. ముఖ్యంగా వృద్ధులు చలికి తట్టుకోలేకపోతున్నారు. కొందరు తమ ప్రయాణాలను కూడా వాయిదా వేసుకుంటున్నారు. చలికి ప్రయాణించలేక ఇంటికే పరిమితం అవుతున్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

**(మొదటి పేజీ తరువాయి..)**

సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్17వరకు,గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని అప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని, అందువలన జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఫిర్యాదులు సమర్పించేందుకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓట్టింగ్ ప్రక్రియను పారశీలించిన కలెక్టర్ హనుమంత్‌రావు

**(మొదటి పేజీ తరువాయి..)**

మొదటి విడత ఆరు మండలాల్లో జరిగే పోలింగ్ కేంద్రాలకు ముందు రోజు అవసరమైన మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఎక్కడ ఏర్పాటు చేశారని , డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అన్ని వసతులు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన మెటీరియల్ మొత్తం వచ్చిందా అని అడిగి తెలుసుకున్నారు.ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.జిల్లాలో పోలింగ్ కేంద్రాలను పచ్చని తోరణాలు, తదితర అవసరమైన ఏర్పాట్లు చేసి మోడల్ పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కు మధ్యాహ్నం ఒంటి గంట వరకే సమయం ఉంటుందని తదుపరి రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా కొనసాగించాలని అన్నారు.ఓట్ల లెక్కింపులో చెల్లని ఓట్లను గుర్తించడంలో చాలా జాగ్రత్త వహించాలన్నారు. ఎక్కడ నిర్లక్ష్యం జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరీష్ నాయక్ ఎంపీడీవో నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడతలో 23 సర్పంచ్ 306 వార్డు స్థానాలు ఏకగ్రీవం

**160 సర్పంచ్ 1380 వార్డు స్థానాలకు జరగనున్న ఎన్నికలు**

**ఈనెల 14న జరగనున్న పోలింగ్ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్న యంత్రాంగం**

**రెండు విడతలు కలిపి మొత్తం 42 కు చేరిన ఏకగ్రీవ సర్పంచ్ స్థానాలు**




**ఖమ్మం, ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లాలో జరుగునున్న గ్రామపం చాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రెండవ విడత ఫేస్ 2 లోని మొత్తం 183 గ్రామ పంచా యతీలకు గాను 23 సర్పంచ్ స్థానాలు, 306 వార్డు స్థానాలు ఏకగ్రీవలు అయ్యాయి.

రెండవ విడుతలో కామేపల్లి, ఖమ్మం రూరల్, కుసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమ లాయపాలెం మండల పరిధిలోనిమొత్తం 183 సర్పంచ్ లకు గాను 23సర్పంచ్ లు ఏకగ్రీవం కాగా మిగిలిన 160 గ్రామపంచాయతీలలో సర్పంచు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. వీటికి441 మంది అభ్యర్థులు పోటీల్లో ఉన్నారు.

1686 వార్డులకు గాను , 306 వార్డు ఏకగ్రీవం కాగా మిగిలిన 1380 వార్డులకు ఎన్ని కలు నిర్వహించనున్నారు. వీటికి 3227 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

**ఏకగ్రీవాలు అయిన పంచాయతీలు ఇవే:**

కామేపల్లి మండలంలో ఆరు గ్రామాలు , ఖమ్మం రూరల్ మండలంలో రెండు గ్రామాలు, కూసుమంచి మండలంలోని ఆరు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా, ముదిగొండ మండలంలోని ఒక గ్రామ పంచాయతీ, నేలకొం డపల్లి మండలంలోని మూడు గ్రామపంచాయ తీలు ఏకగ్రీవం అయ్యాయి. అదే విధంగా తిరుమలాయపాలెం మండలంలోని ఐదు గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా నిలిచాయి. ఈనెల 14న రెండవ విడత మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడతలో 19 సర్పంచ్ స్థానాల్లో ఏకగ్రీవం కాక, రెండో విడుత జరగనున్న ఎన్నికలలో 23 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఈ రెండు విడుదలలో మొత్తం ఏకగ్రీవాలు 42 కు చేరుకున్నాయి. మొదటి విడత ఎన్నికలు ఈనెల 11న, రెండవ విడుద ఎన్నికలు ఈనెల 14న మూడవ విడత ఎన్నికలు ఈనెల 17న ఖమ్మం జిల్లాలో జరగనున్నాయి. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఎన్ని వార్డులు ఉన్నాయో అన్ని పోలింగ్ బూతులను ఏర్పాటు చేయనున్నారు. బ్యాలెట్ పేపర్ తో ఎన్నికలు నిర్వహించనున్నారు.

ఎన్నికల సమయం తక్కువగా ఉండటంతో ఈసారి జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో ఓటర్లు తేరుకునే లోపే ఎన్నికలు ముగిసే అవకాశాలు ఉన్నాయి. గతంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు అంటేనే గుండెల్లో రైళ్లు పరిగెత్తేవి. గొడవలు కక్షలు హత్యలు ఎలా చెప్పుకుంటూ పోతే రాజకీయ రణరంగం గ్రామాలలో తలపించేవి. ప్రస్తుతం అటువంటివి గ్రామాలలో ఎక్కడ కూడా కనిపించడం లేదు. శాంతియుత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రయత్నిస్తు న్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని, కుటుంబ అభివృద్ధిని , ఆర్థిక వ్యవహారాలను ఇతర అంశాలను పరిధిలోకి తీసుకుని గొడవలకు వెళితే ప్రయోజనం ఉండగానే రాజకీయంగా ఎటువంటి ప్రయోజనం ఉండదని భావించి ఓటర్లు ఓటు వేసేందుకు మాత్రమే మొగ్గు చూపేందుకు ప్రయత్నిస్తు న్నారు. గెలిచేవారు గెలుస్తూనే ఉంటారు. వాడేవారు ఓడిపోతూనే ఉంటారు. గొడవలు రాజకీయ కక్షలకు దూరి కుటుంబాన్ని చిన్నా భిన్నం కాకుండా ఉండేందుకు ముందస్తుగానే రాజకీయాలకు దూరంగా క్షేత్రస్థాయిలో ఉండేందుకు ప్రజలు ప్రయత్నిస్తున్నారు.

## బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలి

**ప్రతి పక్షాలు చేస్తున్న నిరసన కార్యక్రమాల్లో పాల్గొనండి**

**మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పిలుపు**

**చర్ల,డిసెంబర్ 7,(ప్రభావితవార్త)**

వికసిత్ భారత్ పేరుతో కార్పొరేట్ నిర్మాణాన్ని చేపట్టిన ఆర్.ఎస్.ఎస్ బి.జె.పి ప్రభుత్వ పాలసీలకు వ్యతిరేకంగా పోరాడాలనిప్రతిపక్షాలు నిర్వహించ తలపెట్టిన అఖిల భారత నిరసన కార్యక్రమాల్లో వేలాదిగా పాల్గొని పోరాడాలని మావోయిస్టు తెలంగాణా రాష్ట్ర అధికార ప్రతినిధి పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.మోదీ అమిత్ షాల నాయకత్వాన నవంబర్ 28,29,30 తేదీలలో రాయపూర్ లో డీజీపీల, పారామిలిటరీ దళాల అధిపతి ఇంటెలిజెన్సీ విభాగాల సమావేశం ఇటీవల నిర్వహించారు. ఈ సమావేశంలో వికసిత్ భారత్ (కార్పొరేట్) నిర్మాణానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని ఆదేశాలు జారీచేసారని రాబోయే కాలంలో ప్రజలు పౌరసమాజం రాజకీయ పార్టీలు, సంఘాల నుండి చెలరేగే ఆందోళనలను కఠినంగా అణచివేయాలని నిర్ణయాలు తీసుకున్నారు. గత 11 సంవత్సరాలుగా ఈ మనువాదులు అమృత్ కాల్, ఆత్మనిర్భర్ భారత్, నయా భారత్, శ్రేష్ఠ భారత్, ఏక్ భారత్, వికసిత్ భారత్ అంటూ ఎల్.పీ.జీ పాలసీలకు ఆకర్షణీయమైన పేర్లు పెట్టి గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో ప్రైవేటు కార్పొరేట్ సంస్థల సంపద పెరుగుతూ ఉండగా ప్రభుత్వ అప్పులు పెరుగుతున్నాయి.పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని జపిస్తూ రాష్ట్రీయ స్వయం సేవక్ ఎజెండా లోని అంశాలను పాలసీలుగా, చట్టాలుగా తెచ్చి అమలు జరుపుతున్నారని విమర్శించారు. అన్ని వర్గాల మీద, అన్ని పార్టీల మీద, ప్రగతిశీల శక్తుల, ప్రజాస్వామిక వాదుల, బహుజనుల, దళితుల, ఆదివాసుల మీద దాడి తీవ్రంగా కొనసాగుతోంది.

# కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి సాధ్యం

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం







**చిట్యాల రూరల్, డిసెంబర్ 07, ప్రభాతవార్త :** పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల్ని గెలిపిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం చిట్యాల మండలంలోని వెలిమి నేడు, పెద్దకాపర్తి, గుండ్రాంపల్లి, బోయగుబ్బ, చిన్నకాపర్తి, ఆరెగూడెం, ఏపూర్, పేరేపల్లి, బొంగోని చెర్వు, తాళ్లవెల్లంల, ఎలికట్ట, నేరడ, వట్టిమర్తి, వనిపాకల, గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా మన్నారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాశ్ నేత, డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి, సర్పంచ్ అభ్యర్థులు అంతటి నర్సింహగౌడ్, కాటం వెంకటేశం, బంద గిరిజ, గురిజ యాదగిరి, ఆవుల సుందర్ యాదవ్, రావమల్ల జానయ్య, సురిగి లింగస్వామి, అంతటి వనిత, కట్ల ఆశయ్య, జోగు సురేష్, సాగర్ల యాదమ్మ, మిర్యాల వెంకటేశం, మేడి శ్రీలత, మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు

## ఘనంగా బ్రహ్మ దేవ్ శర్మ ఐఏఎస్ 10 వర్ధంతి

ఘన నివాళులర్పించిన గొండ్వాన సంక్షేమ పరిషత్...



**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:** భూమికి అడవికి ఆదివాసులకు వారధిగా నిలబడ్డా బ్రహ్మదేవ శర్మ ఐ ఏ ఎస్ 10వ వర్ధంతి సభ గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ అధ్యక్షతన ఈ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, కొమరం భీం కాలనీ ఆదివాసులు బీడీ శర్మకు ఘన నివాళులు అర్పించారు. ఆదివాసుల ఆత్మబంధువు, ఆదివాసి హక్కుల గొంతుక బీడీ శర్మ అని పూనెం సాయి అన్నారు. బీడీ శర్మ ఆదివాసుల పక్షాన సుదీర్ఘ పోరాటం చేశారని, ఆదివాసుల స్వయంపాలన కోసం నాటి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆదివాసుల ఆత్మ బంధువును కోల్పోవడం బాధాకరమని అన్నారు. మొట్టమొదటి వచ్చి ఎస్టీ కమిషన్ చైర్మన్ గా పనిచేసి ఒక రూపాయి జీతం తీసుకున్న గొప్ప వ్యక్తి అన్నారు. ఆదివాసుల హక్కుల కోసం పోరాటం చేసే క్రమంలో ఎన్నో దాడులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వాలు ఆదివాసులపై దమనకాండ కొనసాగిస్తూ ఏజెన్సీ సంపదను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమాయకపు ఆదివాసులను ఈ ప్రభుత్వం నయవంచన చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చి తీరని అన్యాయం చేసిందని అన్నారు. కొన్ని ఏజెన్సీ గ్రామ పంచాయితీ స్థానిక ఎన్నికల్లో లంబాడి వర్గానికి చెందిన అభ్యర్థులకు సర్పంచ్ పోటీ చెపిస్తున్నారని, ఎలా అవకాశాలు కల్పిస్తుందని దీని ఆదివాసి ప్రజలు ఆలోచించాలని అన్నారు. ఏ పార్టీ అయితే లంబాడి వర్గానికి చెందిన వ్యక్తులకు అభ్యర్థులుగా పోటీ చేసే అవకాశం ఇచ్చిందో ఆ పార్టీల్ని ఏజెన్సీ గ్రామాల నుండి బహిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, రాజేష్ గోపి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మచ్చాపూర్ అభివృద్ధి నా ప్రధాన కర్తవ్యం

కాంగ్రెస్ బలపరిచిన పంచాయితీ సర్పంచ్ అభ్యర్థి జంపాల ప్రభాకర్

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మచ్చాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే నా ముందున్న కర్తవ్యం అని పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జంపాల ప్రభాకర్ అన్నారు. ఆదివారం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ సాగునీటి కోసం ఎన్నో సంవత్సరాల నుండి ప్రజలు ఎదురుచూపులు చూస్తున్నారని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రి సీతక్క చొరవతో మచ్చాపురానికి వ్యవసాయానికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. మంత్రి సీతక్క అండదండలతో పెండింగ్లో ఉన్న పెన్షన్లు, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ గృహాలు. సిసి రహదారులు సెంట్రల్ లైటింగ్ అప్ అప్డేటింగ్. సైడ్ డ్రెయిన్ నిర్మాణాలు పూర్తి చేస్తానని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, వంటి ప్రజ ప్రయోజన కార్యక్రమాలను ప్రభుత్వం నిరాటంకంగా కొనసాగిస్తుందని భవిష్యత్తులో మరిన్ని ప్రజాకర్షణ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టబోతుందని అన్నారు. ఇంకా పట్టాలు కాని వారి భూములను పట్టా చేసేందుకు అక్క సుముఖంగా ఉన్నారని సీతక్క చొరవతో పట్టాల కార్యక్రమం పూర్తవుతుందని అన్నారు. ఈ ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని అభివృద్ధి అంటే మచ్చాపురంలో ఎలా ఉంటుందో చూపించేందుకు సర్వం సిద్ధంగా ఉన్నానని ఈసారి ఓటు వేసి గెలిపించాలని ప్రాధేయపడ్డారు.

## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి

**చిట్యాల రూరల్, డిసెంబర్ 07, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామశివారులో జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెంకు చెందిన సుర్వి వెంకటేశ్ సంస్థాన్ నారాయణ పురం పోలీస్ స్టేషన్ లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం తన ద్విచక్ర వాహనంపై నల్గొండకు వెళ్లి తిరిగి చౌటుప్పల్ కు వస్తున్న క్రమంలో గుండ్రాంపల్లి శివారుకు రాగానే గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో సుర్వి వెంకటేశ్(45) తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. దీనిపై తమకు ఇంకా ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

## ఆదరించండి కుటుంబ సభ్యుడనవుతా

పాలంపేట గ్రామ అభివృద్ధి నా ధ్యేయం

పాలంపేట గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి చల్లగొండ రాజు



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** నన్ను ఆదరించి ఆశీర్వదించి సర్పంచిగా గెలిపిస్తే మీ కుటుంబాలలో నేనొక సభ్యుడన వుతానని పాలంపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చల్లగొండ రాజు అన్నారు. ఆదివారం గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ఉంగరం గుర్తు ఓటు వేసి నన్ను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో తమ జిల్లా నాయకుడు మల్లా రమేష్ చేసిన అభివృద్ధి కనిపిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ గ్రామ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి నిధులు కూడా గ్రామానికి తీసుకురాలేకపోయారని ఎద్దేవా చేశారు. ఇప్పటికీ పాలంపేట గ్రామంలో వాడవాడల సీసీ రోడ్లు, మిషన్ భగీరథ మంచినీటి సరఫరా, ప్రాథమిక వ్యవసాయ కేంద్ర భవనం, రైతు వేదిక, అటవీ శాఖ భవనం, తదితర అభివృద్ధి పనులను బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే చేసుకున్నామని రాజు తెలిపారు. మన పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయానికి కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే యునెస్కో గుర్తింపు తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేవాలయానికి నిధులు ఇవ్వకుండా మొండి వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు. నేను గత మూడేళ్లుగా గ్రామ ప్రజల మధ్యలో ఉంటూ సాధక బాధకాలలో కుటుంబసభ్యుడిగా ఉంటూ కడు బీద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నానని రాజు పేర్కొన్నారు. ఇకముందు కూడా ప్రజా సమస్యల కోసం పోరాడుతూ అధిక నిధులు తీసుకురావడంలో ముందుంటానని తెలిపారు. పాలంపేట గ్రామ అభివృద్ధి లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నా నని నన్ను గెలిపిస్తే అంచనాలకు మించి అభివృద్ధి చేసి చూపిస్తానని సవాల్ చేశారు. గ్రామంలో ఎక్కువగా కోతుల బెడద ఉందని వాటి నిర్మూలనకు కృషి చేస్తానని అలాగే సైడ్ కాలువల నిర్మాణం, గ్రంథాలయం, క్రీడా ప్రాంగణం, కుల సంఘాల కోసం కమ్యూనిటీ హాల్స్, రామప్ప దేవాలయం నుండి పాలంపేట మెయిన్ రోడ్ కు నాలుగు లైన్ల రోడ్డు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, అంగనవాడి భవనాలు, వీటన్నింటిని తప్పనిసరిగా నెరవేరుస్తానని రాజు హామీ ఇచ్చారు. అలాగే పాఠశాలలకు దేవాలయాలకు తన వంతు సహకారం అందిస్తానని ప్రజాసేవే పరమావధిగా పని చేస్తానని నాకు మీ ఆశీస్సులతోపాటు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విన్నవించుకున్నారు.

## గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

గోవిందరావుపేట ప్రభాతవార్త.

బాలాజీ నగర్ గ్రామపంచాయతీ స్వతంత్ర అభ్యర్థి వాంకుడోత్ రాజు గ్రామ అభివృద్ధి నా లక్ష్యమని ప్రచారంలో గ్రామ ప్రజలను కోరారు. ఆదివారం నాడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల విస్తృత ప్రచారంలో భాగంగా రాజు ప్రజలతో మాట్లాడినారు. గ్రామంలో ఇప్పటి వరకు పూర్తి కాకుండా ఉన్న అంతర్గత రహదారులను, సిసి నిర్మాణాలుగా మార్చుతానని, తంగెళ్ల కుంట పోయే దారిలో సుమారు నాలుగు కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణానికి శక్తి వంచన లేకుండా కృషి చేసి నిర్మాణం పూర్తి చేస్తానని అన్నారు. దీనితో రైతుల సమస్యలు తీరుతాయన్న ఆశాభావాన్ని రాజు వ్యక్తం చేశారు. దాంతోపాటు వీధిలైట్లు, అర్హులైన వారికి పింఛన్లు, ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసి గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఆయన హామీ ఇచ్చినారు

## గ్రామపంచాయతీకి పూర్వ వైభవం సిపిఎంతోనే సాధ్యం

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పసర గ్రామపంచాయతీకి పూర్వ వైభవం సిపిఎం పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సనప దేవేంద్ర రాజేష్ అన్నారు. ఆదివారం మండలంలోని పసర గ్రామం పరిధిలో స్థానిక సంస్థల సర్పంచి ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవేంద్ర ప్రజలతో మాట్లాడారు. గత ఐదు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో పంచాయితీ కార్యాలయం అభివృద్ధి వ్యవస్థ అన్ని రంగాలలో కుంటుబడిపోయిందని అన్నారు. గత 25 సంవత్సరాలు సిపిఎం పాలనలో సాగిన అభివృద్ధి గత ఐదు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో పది సంవత్సరాలు వెనక్కి పోయిందన్నది ప్రజలు గుర్తించిన వాస్తవమని పేర్కొన్నారు. ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని పంచాయతీని ప్రగతి పథంలో తీసుకుపోయే సత్తా సిపిఎం పార్టీకే ఉందని అన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రభాతవార్త ఏటూరు నాగారం డిసెంబర్ 7:** స్థానిక జడ్పీ ఎస్ఎస్ పాఠశాలలో 199293 విద్యా సంవత్సరంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా చాలాకాలం తర్వాత ఒకే చోట అందరూ కలుసుకోవడంతో ఆప్యాయత పలకరింపులతో చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. చదువుకున్న పాఠశాలను విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గుర్తుకు తెచ్చుకుంటూ సందడి చేశారు. అనంతరం ఆయావృత్తుల్లో వివిధ రంగాల్లో స్థిరపడిన వారు వారి వివరాలను తెలుపుతూ కుటుంబ సభ్యుల వివరాలు తెలుపుతూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దిగ్విజయం చేసిన తోటి మిత్రులు సప్పిడి రాము, తుమ్మ సంజీవరెడ్డి, ఎల్ ఎస్ గౌడ్, యుగేందర్, కిరణ్, సాంబయ్య, లకు తోటి మిత్ర బృందం అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం సంఘం డివిజన్ ఉపాధ్యక్షులుగా బండ ఇంద్రారెడ్డి

.ఏన్కూరు,డిసెంబర్ 07, ప్రభాతవార్త :



తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం సంఘం ఖ మ్మం జిల్లా అధ్యక్షులు కాంతారావు అధ్యక్షతన నాగులవంచ గ్రామంలో శ్రీ ఆ దర్శ విద్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో మండల కేంద్రమైన ఏన్కూరు గ్రామానికి చెందిన శ్రీ సాయి విద్యానికేతన్ విద్యాలయం కరెస్పాం డెంట్ (ప్రిన్సిపాల్) తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజ మాన్య సంఘం(ట్రస్మా)వైరా డివిజన్ ఉపాధ్యక్షులుగా బండ ఇంద్రారెడ్డి ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా బండ ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ..ప్రైవే ట్ పాఠశాలల హక్కుల కోసం తమ వంతు ప్రయత్నం చేసి..గ్రామీణ ప్రాంతా లలో అక్షరాస్యతను పెంచుటకు కృషి చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల ఖ్యాతిని పెంచుటకు కృషి చేస్తానని ఆయన అన్నారు.వైరా డివిజన్ లో గల ప్రైవేట్ పాఠశాలలకు చెందిన కరెస్పాండెంట్స్,జిల్లా కమిటీ అందరూ ప్రత్యేకంగా ఇం ద్రారెడ్డిని అభినందించారు.

## మానవత్వం చాటుకున్నా వైరా పోలీస్



వైరా టౌన్ డిసెంబర్ 7 (ప్రభాతవార్త)

చలి తీవ్రత అధికముగా ఉన్న నేపథ్యంలో వైరా మున్సిపాలిటీ లో పారిశుధ్య కార్మికులుగా ( స్వీపర్లుగా) పనిచేస్తున్న 40 మందికి వైరా పోలీసుల ఆధ్వర్యంలో స్వెట్టర్లు అందజేశారు.ఈ సందర్భంగా వైరా పట్టణ ఎస్సై పుష్పాల రామారావు మాట్లాడుతూ ఒకవైపు చలికి గజ గజ వణుకుతూ ఉదయము సూర్యరష్మి వచ్చేంత వరకు సాధారణ ప్రజలు ఇంట్లో నుండి బయటకు అడుగు పెట్టె పరిస్థితి లేకపోయినా, మున్సిపాలిటీ సిబ్బంది తెల్లవారు జామున 4 గం లకే లేచి పట్టణములోని రహదారులను శుభ్రపరుచుతు, ఎటువంటి దుర్గంధము వాసనలు లేకుండా రహదారులను అద్దాము లాగా ఉంచడములో ఈ పారిశుధ్య కార్మికుల పాత్ర అనిర్వచ నీయమని. అందులో మహిళా కార్మికుల సేవలు అసమాన్యమని అందుకే వీరికి చలి తీవ్రత దృష్ట్యా నూలు స్వెట్టర్లు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమములో ఎస్సై పవన్ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వీరన్న , పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. తమ కష్టాన్ని గుర్తించి స్వెట్టర్లు అందించిన పట్టణ ఎస్ ఐ పుష్పాల రామారావు కు మున్సిపాలిటీ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ నుండి భూక్యా సుమన్ నాయక్ బహిష్కరణ

కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

కామేపల్లి పంచాయతీ పరిధిలోని గోపాల పురం తండాకు చెందిన భూక్యా సుమన్ నాయక్ ను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్క రించినట్లు కామేపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య సీతారాములు,మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం,మాజీ స ర్పంచ్ లు అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్,బండి నరసింహారావు ఆదివారం కామేపల్లిలో నిర్వహించిన సమావేశంలో ప్రకటించారు.పంచాయతీ ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిం చడంతోపాటు పార్టీ అభ్యర్థి పై రెబల్ అభ్యర్థిగా బరిలో నిలిచినందుకు పార్టీ నుండి అతనిని బహిష్కరిస్తున్నట్టు వెల్లడించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు భూక్యా కిషన్,ఎల్.రామ్ చంద్, గుడివాడ శ్రీనివాసరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సాంబశివరావు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

కామేపల్లి కి చెందిన ముక్తి సాంబశివరావు అనారోగ్యంతో ఇటీ వల మృతి చెందాడు.మిత్రుడు మృతి చెందడంతో తమ మిత్రుడి కుటుంబాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో 20002001 కామేపల్లి హైస్కూల్ నందు పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు,ఎన్ఆర్ఐ లు సామినేని సునీల్, తాటిపల్లి నవీన్ కు మార్ సహకారం అందించారు.రూ. 57,500 ఆర్థిక సహాయాన్ని ఆదివారం సాంబశివరావు భార్య జ్యోతి,తండ్రి ముత్తయ్య లకు నగదును అందజేశారు. సహకారం అందించిన వారిలో తెల్లబోయి న రాము, పగడాల పుష్ప, గుగులోతు దేవ్ సింగ్, నల్లమోతు రంగారావు, గంప ల అచ్చి బాబు,కేసగాని ప్రసాద్ తదితరు లు ఉన్నారు.

## ఓటర్లను భయపడితే క్రిమినల్ కేసులు తప్పవు

మునగాల ,డిసెంబర్ 7, ప్రభాతవార్త :



ఈనెల 14న జరగబోయే పోలింగ్ సందర్భంగా ఓటర్లను ఎవరైనా భయభ్రాంతులకు గురి చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆదివారం తెలిపారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓటర్ల ను ప్రలోభాల గురిచేసి వారి స్వేచ్ఛను భంగం చేస్తే అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించు కోవాలని ఆయన మండల ప్రజలకు సూచించారు.పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు మండల వ్యాప్తంగా గ్రామాల లో భద్రత పెంచామన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో మండల వ్యాప్తంగా పోలింగ్ నిర్వహించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## ట్రస్మ వైరా డివిజన్ ప్రధాన కార్యదర్శిగా టికె. ప్రసన్నన్

తల్లాడ, డిసెంబర్ 07, ప్రభాతవార్త



వైరా డివిజన్ ట్రస్మ నూతన కమిటి ప్రధాన కార్యదర్శిగా తల్లాడ యూనివర్సల్ విద్యాలయానికి చెందిన టికె. ప్రసన్నన్ ఎన్నికయ్యారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మ) సర్వసభ్య సమావేశం నాగులవంచ శ్రీ ఆదర్శ హైస్కూల్లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్మ జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయన్నారు. ప్రాథమిక పాఠశాలలు రెన్యువల్ గుర్తింపు కూడా 10 సంవత్సరాలకు పెంచాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారి, జిల్లా రవాణా శాఖ అధికారి దృష్టికి తీసుకెళ్ళినట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశానికి చింతకాని, బోనకల్, వైరా, కొణిజర్ల, తల్లాడ, ఏన్కూరు మండలాలకు చెందిన ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైరా డివిజన్ ట్రస్మ నూతన కమిటీను ఎన్నుకున్నారు. ట్రస్మ డివిజన్ అధ్యక్షుడిగా నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయానికి చెందిన బోడేపూడి కిరణ్, ప్రధాన కార్యదర్శిగా తల్లాడ యూనివర్సల్ విద్యాలయానికి చెందిన టికె. ప్రసన్నన్, ట్రెజరర్గా జే. నరసింహారావు, జాయింట్ సెక్రటరీగా మారిమ్ముక్యాలేట్ కరస్పాండెంట్ యమునా దాస్, గౌరవ అధ్యక్షుడిగా పల్లిపాడుకు చెందిన ఎన్. మాధవరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఏన్కూరు సాయి విద్యానికేతన్కు చెందిన ఇంద్రారెడ్డి, ఈసీ మెంబర్లుగా వీరపనేని మల్లికార్జునరావులను ఎన్నుకున్నారు.

## తల్లాడలో అయ్యప్ప భక్తుల ఇరుముడి తరలివచ్చిన అయ్యప్ప భక్తులు



తల్లాడ, డిసెంబర్ 07, ప్రభాతవార్త

తల్లాడలోని అయ్యప్ప భక్తుల ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది.



అర్చకులు మణికంఠ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన స్థానిక ఫ్రూట్ మర్చంట్లో ఇరుముడి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలిరాగా ఇరుముడి కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. భక్తుల రద్దీతో తల్లాడ నుండి మల్లారం సబ్స్టేషన్కు వెళ్ళే రహదారి క్రిక్కిరిసిపోయింది. దాదాపు 80 మంది అయ్యప్ప భక్తులు శబరిమలై వెళుతుండగా వారి బంధువులతో ఫ్రూట్ మర్చంట్ క్రిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈలప్రోలు లాలయ్య, పొన్నం శ్రీకాంత్, బయ్యారపు బాలకృష్ణ, పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి), బొడ్డు మల్లయ్య, బొడ్డు సత్యం పాల్గొన్నారు.




## వ్యవసాయ పనులకు కూలీల కొరత

నడిగూడెం, డిసెంబర్ 7, ప్రభాతవార్త:

గ్రామాల్లో యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. వానాకాలం వ్యవసాయ పనులు పూర్తిచేసుకుని యాసంగి పనులపై రైతులు దృష్టి సారించారు. నారుమళ్లు సిద్ధం చేసుకుంటున్నారు. కరిగట్లు చేస్తున్నారు. సాగర్ ఎడమ కాలువ నీరు పుష్కలంగా ఉంది. చెరువులు, బావులు పూర్తిగా నిండాయి. భూగర్భ నీటిమట్టం కూడా ఆశించిన స్థాయిలో ఉంది. దీంతో యాసంగి వరి సాగుకు రైతులకు సాగునీటి సమస్యకు దోకా లేదు. కానీ కూలీల కొరత తీవ్రంగా ఉండడంతో వ్యవసాయ పనులు ముందుకు సాగడం లేదు. అంతా ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు. కూలి పనులకు వచ్చే పరిస్థితి లేకపోవడంతో రైతులు వ్యవసాయ పనులు కొనసాగించని పరిస్థితులు ఏర్పడ్డాయి. మండలంలోని ఆయకట్టు, ఆయకట్టు లేని గ్రామాల్లో కూలీల కొరత తీవ్రంగా ఉంది. పలు వ్యవసాయ పనులు కూలీలతో చేయించాల్సి ఉండగా దొరకకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. అంతట ఎన్నికల వాతావరణం ఉండటంతో పక్క మండలాల నుంచి కూడా కూలీలను రప్పించుకునే అవకాశం లేకుండా పోయింది. యాసంగి వ్యవసాయ పనులకు రైతులు అన్ని సిద్ధం చేసుకు న్నారు. విత్తనాలు, ఎరువులు , సాగుకు కావలసిన సామాగ్రి సిద్ధంగా ఉంచారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం అందకపోవడంతో సొంతంగా పెట్టుబడి పెట్టుకుంటున్నారు. పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం వెంటనే రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని ఖాతాల్లో జమ చేయాలని కోరుతున్నారు.

## గొడవలకు తావివ్వవద్దు



నడిగూడెం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

:గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గొడవలకు తావివ్వ వద్దని అభ్యర్థులంతా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. స్థానికంగా ఆదివారం ఎన్నికల్లో పోటీ చేస్తున్న సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల కు ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అవగాహన కల్పించారు. మండలంలో పాత కేసుల్లో అని బైండోవర్ చేసినట్లు, సత్ప్రవర్తనతో నడుచుకునేందుకు గాను బైండోవర్ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో గొడవలు పడి కేసుల పాలైతే ఎన్నికలు వచ్చిన ప్రతిసారి పోలీస్ స్టేషన్ కు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. గొడవలు చేసి కేసుల పాలు కావొద్దు అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, తహసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీఓ విజయకుమారి, ఎస్సై అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివాముల దగ్ధం

కోదాడ, డిసెంబర్7,ప్రభాతవార్త:



మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో ఆదివారం ప్రమాదవశాత్తు భారీ అగ్నిప్రమాదం సంభవించింది. గ్రామ శివారులో ఉన్న మెట్టు శ్రీనివాసరావు, రామిశెట్టి మొగిలి, పసుపులేటి శ్రీనివాస రావు, శెట్టి గోవిందరావులకు చెందిన గడ్డివాములు ఒక్కసారిగా అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో సుమారు రూ.2 లక్షల విలువైన గడ్డి దగ్ధమై భారీ నష్టం వాటిల్లింది.మంటలు వేగంగా వ్యాపించడంతో గ్రామస్తులు నీళ్ళు, మట్టి పోసి మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలు పక్క ప్రాంతాలకు వ్యాపించకుండా అదుపులోకి తీసుకువచ్చారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.స్థానిక పంచాయతీ అధికారులు నష్టాన్ని పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు.

## గంజాయి రహిత సమాజం కోసం కృషి చేయాలి

పెద్దవూర డిసెంబర్ 7 ప్రభాతవార్త







గంజాయి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని డీఎస్పీ రాజశేఖర్ రాజు అన్నారు. 5న సమ్మక్క సారక్క వద్ద అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై వై. ప్రసాద్, సిబ్బంది కిషన్, హరిలాల్, మహేష్ రెడ్డి, లోకేష్, హరిలాల్, హోంగార్డ్ గంగాధర్ లను అభినందించి రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుకునే సమయంలో వ్యసనాలకు బానిసై తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు అన్నారు. యువతకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.




## ఆదమరిస్తే అంతే ప్రమాదకరంగా టీక్యా తండ రోడ్డు

.నూతనకల్.. డిసెంబర్ 07..ప్రభాతవార్త



..మండల పరిధిలోని టీక్యా తండా రోడ్డు అత్యంత ప్రమాదకరంగా ఉండడంతో ఆ రోడ్డు గుండా ప్రయాణించే ప్రయాణికులు భయాందోళనలకు గురవుతున్నారు.రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నీటి కోతకు గురై నడిరోడ్డు వరకు పెద్దగుంట ఏర్పడి ప్రయాణికులకు అత్యంత ప్రమాదకరంగా మారింది.అయినప్పటికీ అధికారులు ఎవరు పట్టించుకోక పోవడంతో ఆ రోడ్డు అలానే ఉండిపోవడంతో అటుగా వెళుతున్న ప్రయాణికులు ఆందోళనలకు గురవుతున్నారు. ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని ప్రమాదకరంగా ఉన్న రోడ్డు గుంటను పూడిపించే ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# అయ్యప్ప స్వాములకు కొనసాగుతున్న అన్నదానాలు

చౌటుప్పల్, డిసెంబర్ 7ప్రభాతవార్త చౌటుప్పల్ పట్టణంలోనిశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో ఆదివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా పాలడుగు వెంకటేశంవందన దంపతుల కుమారుడు సాత్విక్ పుట్టినరోజు సందర్భంగా, ఐలాపురం నగేష్ స్వామిశివరాణి 18వ శబరి యాత్ర,టేకుమట్ల దామోదర్ రెడ్డిమమత 18వ శబరి యాత్ర సందర్భంగా అన్న ప్రసాద వితరణ చేసినారు. ఈ సందర్భంగా అన్నదాన ప్రభు మాట్లాడుతూ అయ్యప్ప మాల వేసిన స్వాములు అబద్ధం ఆడకుండా నిజం మాట్లాడే విధంగా ప్రయత్నం చేసి అయ్యప్ప స్వాములను మాలవేయని సామాన్య భక్తులు అయ్యప్పలను ఆదర్శంగా తీసుకొనే విధంగా ప్రవర్తించాలి. అలా ఉన్నప్పుడే దేవదేవుడు హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మనలను ఎల్లప్పుడూ కాపాడుతాడన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులుకామిశెట్టి భాస్కర్ గుప్త గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి,గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, పాలడుగు ప్రకాష్, సుర్వీ నరసింహా గౌడ్, కామిశెట్టి చంద్రశేఖర్, తాడూరు పరమేష్, నాంపల్లి



అంజయ్య, గుర్రం వెంకటేశం, సోమవరపు సత్తయ్య గుప్త, భువనగిరి శ్రీను, దాచేపల్లి రాజు, నాంపల్లి రమేష్, నాంపల్లి శ్రీను, నీల సత్యనారాయణ, పెద్దగోని రమేష్ గౌడ్, కుంటల శశికాంత్, మాదాని సంపత్, దోర్నాల పాండు, ఇమ్మడి ఈశ్వర్, సింగిరికొండ మనీష్, కళ్లెం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత



చౌటుప్పల్, డిసెంబర్ 7 .ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం ధర్మోజీగూడెం స్టేజి వద్ద ఆదివారం వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో కారులో అక్రమంగా మద్యమును తలుస్తున్న విషయాన్ని గుర్తించిన పోలీసులు మద్యంతో పాటు వాహనాన్ని సీజ్ చేసినట్లు ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు వాహనాలను తనిఖీ చేయగా పోచంపల్లి మండలం ధర్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఆమనగంటి మధు కార్లో అక్రమంగా మద్యం తలిస్తుండగా పట్టుబట్టాడు. కొయ్యలగూడెం వద్ద మహాలక్ష్మి వైన్స్ లో ఐబి 180 ఎంఎల్ బాటిల్స్ 288, కెఫ్ బీర్లు 60 బాటిల్ తీసుకొని ధర్మోజీగూడెం మీదుగా వెళ్తుండగా పట్టుబడ్డాడు. మద్యంతో పాటు ఏపీ 28 బి డబ్ల్యు 3382 షిఫ్ట్ కారును స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు తో పాటు మహాలక్ష్మి వైన్స్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న వినూత్న హాస్పటల్.



. సూర్యాపేట టౌన్, డిసెంబర్ 07 ప్రభాతవార్త

వినూత్న హాస్పిటల్ లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, ఉర్లుగొండ అభివృద్ధి కమిటీ చైర్మన్ డా.ఊర రాంమ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్యాస్ట్రో,న్యూరో ఉచిత వైద్య శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రతి సామాజిక బాధ్యతగల వ్యక్తి కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాలను సద్వినియోగం చేసుకుంటూ,ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజల జీవితాల్లో గొప్ప మార్పు తీసుకువస్తాయని చెప్పారు.ముఖ్యంగా గ్యాస్ట్రో, న్యూరో వంటి కీలక విభాగాల్లో ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకుని,తీవ్రమైన వ్యాధుల నుంచి రక్షణ పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఇలాంటి సేవా కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న , నిమ్మల వెంకన్న, షఫీ పలువురు వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది నగేష్,మధుకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మోతె మండలంలో ఏడు పంచాయతీలు ఏకగ్రీవం

మోతె, డిసెంబర్7 ప్రభాత వార్త.



.గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మోతె మండలంలో మొత్తం 29 పంచాయతీల్లో ఏడు పంచాయతీలు పోటీ లేకుండానే ఏకగ్రీవం అయ్యాయి. 262 వార్డుల్లో 69 వార్డులు కూడా ఏకగ్రీవంగా ఖరారైనట్లు మండల ఎన్నికల అధికారి ఆంజనేయులు తెలిపారు...ఏకగ్రీవ సర్పంచులువిభాలపురం లో గుండ్ల చంద్రకళ, మామిళ్లగూడెం లో కొరివి నాగమణి, రాంపురం తండా లో బానోతు సత్తెమ్మ, లాల్తండాలో తేజావత్ ఆండాల్ మోహన్, భల్లుతండా లో భూక్యా మల్సూర్, రాయికుంట తండా లో భూక్యా ఉప్పయ్య, గోల్ తండా లో దరావత్ భారతి

## మహిళ అనుమానస్పద మృతి

మాడుగులపల్లి, డిసెంబర్ 07ప్రభాత

అనుమానస్పద స్థితిలో మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని చెరువుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తెనాలి పూజిత (శిరీష) భర్త శేఖర్ రెడ్డి, గత కొన్ని నెలల క్రితమే వివాహం జరిగినట్లు, కుటుంబ కలహాల కారణంగా, మనస్థాపం చెంది బాత్రూమ్ లలో వాడే యాసిడ్ త్రాగగా, గుర్తించి మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి, అటునుంచి మెరుగైన చికిత్స కోసం నల్లగొండ లోని, ప్రయివేటు ఆసుపత్రి లో చేర్పగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

## పడిపూజలు పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 7 .ప్రభాతవార్త

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని, అయ్యప్ప భక్తులు భక్తిశ్రద్ధలతో మండల పూజలు ముగించుకొని శబరి యాత్ర సురక్షి తంగా ముగించుకోవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రక్తదాన శిభిరాన్ని విజయవంతం చేయండి..

**కొండమల్లేపల్లి, 7డిసెంబర్, ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి పట్టణంలో కెఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 9న ఎస్వీ కాంప్లెక్స్ లో నిర్వహించే మేగా రక్తదాన శిభిరాన్ని విజయవంతం చేయాలని కెఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు కోరారు. వెంకటేశ్వర మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్ నిర్వాహకులు కూన భానుచందర్ తండ్రి కూన విజయ్ కుమార్ జ్ఞాపకార్థం ఈ రక్తదాన శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ 9వ తేదీ మంగళవారం మెగా రక్తదాన శిభిరంను కూన భానుచందర్ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరంలో యువత అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు, మహిళ ప్రసవ సమయంలో, రక్తహీనత ఉన్నవారికి రక్తం చాలా ఉపయోగపడుతుందని అన్నారు. సరైన సమయంలో రక్తం లభించక అశువులుబారినపడిన వారు ఎంతోమంది ఉన్నారని, వారి కుటుంబం వీధినపడే అవకాశాలు ఉన్నాయని, మనం ఇచ్చే రక్తం ఓ కుటుంబాన్ని రక్షిస్తుందన్నారు. అన్ని దానాల్లోకెల్ల రక్తదానం మిన్న అని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని అన్నారు. 50కెజిలపై బరువు ఉండి, 18సంవత్సరాలు నిండిన, ఆరోగ్యంగాఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని తెలిపారు. ఈ రక్తదాన శిబిరాన్ని దేవరకొండ ప్రభుత్వ వైద్యశాల వైద్యుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గతంలోకూడా రక్తదాన



కార్యక్రమాన్ని చేపట్టామని, ఎందరికో ఆపద సమయంలో ఉచితంగా రక్తాన్ని అందజేశామన్నారు. పట్టణంతోపాటు పరిసర ప్రాంత ప్రజలు, యువత, వ్యాపారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము, కూన భానుచందర్, భూతరాజు అంజి, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలలో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

**నాంపల్లి, 7డిసెంబర్, ప్రభాతవార్త:** నాంపల్లి మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన నేరళ్లపల్లి, జాన్‌తండా గ్రామాలలో సిఐ డి. రాజు ఆధ్వర్యంలో మర్రిగూడ, నాంపల్లి పోలీస్ సిబ్బందితో ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి, ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎవరూ బెదిరింపు చర్యలకు పాల్పడకుండా భద్రత చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడినా, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంతవాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీస్‌శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. నాంపల్లి ఎస్ఐ



లింగారెడ్డి, మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి...

**చండూరు రూరల్, 7డిసెంబర్, ప్రభాతవార్త:** ప్రశాంతవాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేవిదంగా పోలీస్‌శాఖ పని చేస్తుందని సిఐ ఆదిరెడ్డి, ఎస్ఐ వెంకన్న అన్నారు. ఆదివారం మండలంలోని కొండాపురంలో చండూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ప్రజలు ఓటు హక్కు వినియోగం, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు పాటించాల్సిన నియమ నిబంధనలు, వాటి అమలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గ్రామ మొదటి పౌరుడిని ఎన్నుకునే బాధ్యత గ్రామంలో ఉన్న ప్రతి ఓటరుకు ఉందన్నారు. ఈ ఎన్నికల్లో సరైన, తమకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకోవాలన్నారు. నేరాలు జరగకుండా నిరోధించడమే పోలీసుల లక్ష్యమన్నారు. ఒక్కరోజు



ఎన్నికల్లో జరిగే పోలింగ్ వ్యవహారంలో స్నేహపూరిత వాతావరణాన్ని చెడగొట్టవద్దని సూచించారు. ఎన్నికల్లో ఓటర్లను మద్యం, మాంసం, ఆభరణాలతో మభ్యపెడితే చర్యలు తప్పవన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు పోస్టులు పెడితే ఎప్పటికప్పుడు నిఘా ఉంటుందని, గ్రూప్ అడ్మిన్ బాధ్యత ఉంటుందని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పోలీస్ అధికారి శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, యువకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపసంహరణకు జోరుగా భేరసారాలు

**కారేపల్లి డిసెంబర్ 7 ప్రభాతవార్త** సింగరేణి మండలం లో మూడవ విడతలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పర్వం ముగియడంతో పోటీలో ఉన్న ప్రత్యర్థులను తమ నామినేషన్ ఫారాలను ఉపసంహరించుకునే విధంగా బుజ్జగింపుయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. కొన్ని పంచాయితీలలో ఏకంగా బేర సారాలు ప్రారంభమయ్యాయి. సింగరేణి మండలం మొత్తంగా 41 గ్రామపంచాయతీల సర్పంచలకు నామినేషన్ల 257 వచ్చినవి. అందులో కొన్ని తిరస్కరించబడగా 235 నామినేషన్ను ఎన్నికల అధికారులు ధ్రువీకరించారు. ఇకపోతే 356 వార్డులకు 860 నామినేషన్లు రాగా రిజెక్ట్ కాగా 838 మిగిలాయి. పోటీ చేసిన అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహరణకు 9వ తేదీ వరకు గడువు ఉంది. మండల పరిధిలోని కొత్త తండా టేకులగూడెం కొత్త కమలాపురం గిద్దవారిగూడెం గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కానున్నాయి. ఆయా పంచాయతీలలో ఒక్కొక్కరే నామినేషన్ వేయడంతో అధికారికంగా ఈ నెల 9వ తేదీన ప్రకటించనున్నారు. దీంతో గ్రామాల్లో ప్రచారం ఊపందుకుంది. ఏకగ్రీవమనే ముసుగులో.. రూ. లక్షలు ఆశచూపి సర్పంచి, ఉప సర్పంచి స్థానాల్ని కొందరు కైవసం చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు దాఖలు చేసిన నామినేషన్లలో కొందరిని ఒప్పించి ఏకగ్రీవం చేయాలనే ప్రయత్నాలు అక్కడక్కడా కనిపిస్తున్నాయి. బలవంతపు ఏకగ్రీవాలు చెల్లవంటూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవలే ఉత్తర్వులిచ్చినా బేరసారాలు ఆగలేదు. ఒక స్థానానికి ఒకే అభ్యర్థి నామినేషన్ వేసిన పక్షంలో స్వీయ ధ్రువీకరణ పత్రాలు రాయించుకునే విధంగా ఎన్నికల సంఘం చర్యలు తీసుకున్నా.. వేలం పాటల ఖీపంచాయితీకి కొనసాగుతూనే ఉంది. ఒకప్పుడు ఊరిని ఆదర్శంగా నిలిపేందుకు అంతా ఏకతాటిపై నిలబడి మంచి అభ్యర్థిని సర్పంచిగా ఏకగ్రీవం చేసుకునేవారు. గ్రామానికి అవసరమైన అన్నిరకాల పనుల్ని చేపట్టే బాధ్యతను కలిసికట్టుగా ఎంచుకున్న పాలకవర్గానికి అప్పగించేవారు. కానీ ఇప్పుడు ధన ప్రభావంతో ఏకగ్రీవానికి అర్థం మారిపోతోంది. డబ్బున్నవారే పదవుల్ని కొనుక్కునే పరిస్థితులు నెలకొన్నాయి. వారిచ్చే నిధులతో ఊరి అవసరాల్ని తీర్చుకోవచ్చంటూ.. గ్రామ పెద్దలు కూడా ఎవరు ఎక్కువ డబ్బు ఇస్తే వారికి పదవులను కట్టబెట్టేం దుకు సిద్ధపడుతున్నారు. దీంతో స్థిరాస్తి వ్యాపారులు, ఆర్థికంగా బలం ఉన్నవారు సులభంగా డబ్బు ను ఎరవేస్తూ ఈ పీఠంపై కూర్చుంటున్నారు. నిజాయతీగా ఏకగ్రీవాల్ని చేపడుతున్న గ్రామ పంచాయతీలు కూడా ఉన్నాయి.





## పోలైన పోస్టల్ బ్యాలెట్ ఓట్లు

**చండూరు, 7డిసెంబర్, ప్రభాతవార్త:** చండూరు మండలంలోని ఎంపిడివో కార్యాలయంలో మండలంలోని కొన్ని గ్రామాల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఆదివారం 9ఓట్లు వేశారు. బోడంగిపర్తి 1, కస్తాల 2, ఉడతలపల్లి 1, కొండాపురం 2, పుల్లెంల 3 గ్రామాలవారిగా నమోదు అయ్యాయి.

## ఘనంగా మండలపూజ మహోత్సవం..





**కొండమల్లేపల్లి, 7డిసెంబర్, ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజా మహోత్సవం రెండు రోజులపాటు కన్నులపండుగగా నిర్వహించారు. శనివారంరోజున ప్రత్యేకపూజలు నిర్వహించి, రాత్రి పదునెట్టం బడి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. దీంతో దేవాలయ ప్రాంగణమంతా అయ్యప్ప శరణు ఘోషతో మార్మోగింది. 18 మెట్లపై పూలు, పండ్లు, కలశాలు ఉంచి జ్యోతులు వెలిగించారు. ఈ పడిపూజ కార్యక్రమానికి అయ్యప్పమాలధారులతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి చిట్టెడి ప్రభాకర్‌రెడ్డి, పూజారులు పాల గణపతిశర్మ, ఘంటసాల శివప్రసాద్ శర్మ, దేరం దృత్విక్‌శర్మ, అయ్యప్పస్వాములు ఎర్రమాద గోవర్ధన్‌రెడ్డి, బూడిద శ్రీనివాస్ యాదవ్, వర్కాల పాండు, కుంభం యాదగిరిగౌడ్, రావుల సతీష్, అయ్యప్ప స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

**కొణిజర్ల డిసెంబర్ 07 ప్రభాత వార్త:**



రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు అయ్యాయి. ఈ సంఘటన వల్లిపాడు ఏనుకూరు రహదారిపై తీగల బంజర గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ద్విచక్రవాహానంపై ఓ యువకుడు ఏనుకూరు వైపు నుంచి పల్లిపాడు వైపు వెళుతున్నాడు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనం గ్రామ సమీపంలో వాగు దూసుకెళ్ళటంతో కిందపడ్డాడు. దీంతో నుదుటిపై తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 సమాచారం అందించడంతో క్షతగాత్రుని చికిత్స నిమిత్తం 108 సిబ్బంది ఖమ్మం తీసుకువెళ్లారు. క్షతగాత్రుడు మద్యం సేవించి ఉన్నట్లు స్థానికులు తెలిపారు. క్షతగాత్రుడి వివరాలు తెలియాల్సి ఉంది.

## రెండేళ్ల పాలనలో ఇచ్చిన హామీ లు అమలు కాలేదు

**కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, హైదరాబాద్ టీపీసీ సభ్యులు భట్టు నాగే శ్వరరావు ఇందిరాపార్కు వద్ద ఆదివారం నిర్వహించిన మహాధర్నాలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ నిర్వహించిన మహా ధర్నాలో కేంద్ర మంత్రి గంగాపు రం కిషన్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరా ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో రైతు, మహిళ, యువత, విద్యా, వైద్య రంగంలో ప్రతి వర్గానికీ జరిగిన అన్యాయం ను తె లంగాణ రాష్ట్ర ప్రజలకు వివరించారు. ఆ రు గ్యారెంటీలతో ప్రజలకు మాయ మాట లు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలం పూర్తి అయిన కూడా ప్రజలకు చేసిన వాగ్దానాలను అ మలు చేయకుండా మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని, హామీలు నెరవేర్చేవరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురి పార్టీ ప్రాథమిక సభ్యత్వం రద్దు

### కేతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంప సాటి. శ్రీనివాస్ యాదవ్

**కేతేపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 7** గత కొద్ది రోజులుగా జరుగుతున్న స్థానిక సంస్థలు ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులకు వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న పలువురుని కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు ప్రకటించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంపసాటి .శ్రీనివాస్ యాదవ్. తెలిపారు ఈ మేరకు ఆదివారం మండల కేంద్రమైన కేతపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేతుపల్లి మండలం చెరుకుపల్లి మాజీ సర్పంచ్ బోస్క ప్రసాద్. కొండ కింది గూడెం కోట్ల సైదులు. కొండకింది కూడా మాజీ యూత్ కాంగ్రెస్ నాయకులు మే రెడ్డి .ప్రవీణ్ రెడ్డి కాసన గోదు మాజీ ఎంపీటీసీ. కందుల. మని. లను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు వీరికి కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదు అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థులకే కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు ఓటు వేసి గెలిపించాలని కోరారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 07



పట్టణ కేంద్రానికి చెందిన మేడబోయిన సత్తయ్య ఇటీవలి అకాల మరణం చెందారు. నార్కెట్పల్లి మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుమారులు శంకర్, నాగరాజు లకు మనోధైర్యాన్ని కల్పించారు. 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించి, భవిష్యత్తులో కూడా ఏ అవసరం ఉన్న మేమున్నామని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మేడబోయిన రాంబాబు, లింగయ్య, నాగరాజు,జలంధర్, జక్కల వెంకన్న, తోడుసు పర్వతాలు పాల్గొన్నారు.

## హుస్సేన్ మరణం పట్ల సంతాపం

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 07



నార్కెట్పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చౌటబావి గ్రామం కాశి వారిగూడానికి చెందిన అకాల మరణం చెందారు. మండల మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆయన మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. నివాళులర్పించిన వారిలో పైళ్ళ లింగారెడ్డి, ముద్రబోయిన ఐలయ్య, పైళ్ల వెంకటరెడ్డి, జక్కల వెంకన్న తదితరులు ఉన్నారు.

## మంత్రి సీతక్క సహకారంతో పసర పంచాయతీ అభివృద్ధి

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మంత్రి సీతక్క సహకారంతో పసర పంచాయితీని అభివృద్ధి పరచుకుందామని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భూక్య సుమలత అన్నారు. ఆదివారం పసర గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా సుమలత ప్రజలతో మాట్లాడారు. గ్రామంలో ఈసారి సిసి రహదారి లేని వీధి ఉండదని అన్నారు. అంతేకాక వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న పసర ను సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు మంత్రి సీతక్క చెప్పారని అన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి అభివృద్ధి అంటే ప్రూఫ్ చేసి చూపిస్తాన్నారు.

## ఎన్నికల విధులలో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 07

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల విధులలో ఉన్న సిబ్బందికి ఈ నెల 6, 7, 8 తేదీలలో మండల పరిషత్ కార్యాలయం నార్కెట్పల్లిలో పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునే సౌకర్యం ఏర్పాటు చేశామని,ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ కాపీ మరియు ఐడి కార్డుతో మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించి తమ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని మండల ఎంపీడీవో ఉమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అంతర్జాతీయ స్థాయిలో ఐకానిక్ అవార్డు

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 07




దేశ రాజధానిన్యూడిల్లిలో (భైరవీర్ సింగ్మార్గ్ సెక్టార్2గోల్ మార్కెట్) మాంద్ర శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం అర్చకులు డా+ఉత్తరపల్లి నరసింహాచార్యులకు అంతర్జాతీయ స్థాయిలో తెలుగుసంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అర్చక పౌరోహిత ఆధ్యాత్మిక రంగంలో చేసిన కృషి ఫలితంగా ఐకానిక్ అవార్డును ప్రదానం చేస్తున్నటుగా ఆ సంస్థ అధ్యక్షులు డా++ మాచవరం గౌరి శంకర్ తెలియ చేసిన్నారు. ఐతే డిల్లిలో చల్లి ఎక్కువగా ఉండడం వల్ల ఏయిర్ పోర్ట్ సదుపాయాలు అగి పోవడం వల్ల అర్చకులు నరసింహాచార్యులు పోవడానికి ఇబ్బంది కారణాల వల్ల తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ వారు ఆ ఐకానికి అవార్డును నేరుగా ఆయనకే అందిస్తామని ప్రకటించారు. నరసింహాచార్యులకు ఇంతటి ప్రతిష్టాకరమైన అవార్డు అనడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## ఏబీవీపీ జాతీయ కన్వీనర్‌గా బాలకృష్ణ

చింతపల్లి (పి.ఏ.పల్లి)డిశంబర్ 7ప్రభాత వార్త :



చింతపల్లి మండలం వింజమూరు గ్రామపంచాయతీ పరిధిలోని బద్దవారి గూడెం గ్రామానికి చెందిన కనుకటి బాలకృష్ణ ఏబీవీపీ జాతీయ కన్వీనర్‌గా ఎన్నికైన్నారు.గతంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఏబివిపి యూనిట్ అధ్యక్షుడిగా, రీసెర్చ్ స్కాలర్స్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించారు. అదే విధంగా హెచ్ సి యు విద్యార్థి సంఘ ఎన్నికల్లో కూడా పోటీ చేసి విద్యార్థుల తరపున నిలబడ్డారు. హైదరా బాద్ సెంట్రల్ యూని వర్శిటీలో మాస్ కమ్యూనికేషన్ , జర్నలిజం విభాగంలో పిహెచ్డి పరిశోధకుడిగా కొనసాగుతూ ఉత్తరాఖండ్‌లోని డేహరడూన్ లో నిర్వహించిన ఏబీవీపీ జాతీయ మహాసభలో, మళ్లీ ఏబీవీపీ సెంట్రల్ యూనివర్సిటీస్ నేషనల్ కన్వీనర్‌గా ఎన్నుకున్నారు. జాతీయ కన్వీనర్‌గా మరోసారి ఎన్నికైన అనంతరం, ఈ మహత్తరమైన బాధ్యతను జాతీయ స్థాయిలో విద్యార్థులకు సేవ చేయడానికి ఇచ్చినందుకు ఏబీవీపీ కు బాలకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. దేశప్రేమను కేంద్రంగా జాతి ప్రథమ అనే భావంతో పని చేసే సంస్థలో భాగమైనందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం, సాధికారత కోసం తన వంతు కృషిని అంకితభావంతో కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు.




## మృతుని కుటుంబానికి సంతాపం,ఆర్థిక సహాయం

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 07



నార్కట్పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చౌటబావి కాశి వారి గూడెం కి చెందిన షేక్ హుస్సేన్ అకాల మరణం చెందారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్, నాయకులు ఆయన మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000, స్థానిక నాయకులు ప్రవీణ్ రెడ్డి 5000 రూపాయలు, ఆర్థిక సహాయం అందించారు. నివాళులర్పించిన వారిలో జరిపోతుల సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, సట్టు సత్తయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎంజియూలో సెమీ క్రిస్మస్ వేడుకలు

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 07

మహాత్మ గాంధీ విశ్వవిద్యా లయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గెస్ట్ స్పీకర్ గా సందీప్ క్రీస్తు సందేశం అందించడం జరిగింది. ముఖ్య అతిథిగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అల్తాఫ్ హుస్సేన్, యూనివర్సిటీ రిజిస్టర్ అల్వాల రవి, స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ అరుణ ప్రియ, అభిలాష, శాంత కుమారి, శ్యామ్, అధ్యాపకులు, వివిధ డిపార్ట్మెంట్ నుండి ఎనిమిది వందల మందికి పైగా పాల్గొన్నారు.




## మండల కేంద్రంలో పోటీకి బిజెపి వార్డు సభ్యులు

**వెంకటాపూర్(రామప్ప)ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలవుతుండగా రాజకీయ పార్టీలు తమ వ్యూహాలను వేగవంతం చేస్తున్నాయి. ఈ క్రమంలో వెంకటాపూర్ గ్రామపంచాయతీ వివిధ వార్డుల్లో బీజేపీ పార్టీ నుంచి యువ అభ్యర్థులు వార్డు పోటీలోకి దిగడం ప్రస్తుత రాజకీయ వాతావరణంలో చర్చనీయాంశమైంది. మార్పు, అభివృద్ధి, పారదర్శకతఈ మూడు అంశాలను ప్రధాన ఎజెండాగా తీసుకొని యువత ముందుకు రావడం గమనార్హం.వార్డుల్లో ఎదుర్కొంటున్న మోలిక వసతుల లోపాలు, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలు, వెలుతురు సదుపాయం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు చేరువ కావాలని అభ్యర్థులు చెబుతున్నారు. వాటి పరిష్కారానికై కృషి చేస్తామని హామీ ఇస్తున్నారు.బిజెపి యువత బరిలోకి దిగడంతో వార్డు స్థాయి రాజకీయాల్లో కొత్త ఉత్సాహం తిరిగి కనిపిస్తోంది. అయితే ఈసారి యువతా సోషల్ మీడియా ప్రచారంతో యువ అభ్యర్థులు ప్రతి ఇంటికీ చేరుతున్నారు. బీజేపీ యువ అభ్యర్థుల ప్రవేశం ఇతర పార్టీల వ్యూహాలను ప్రభావితం చేస్తోంది. వార్డు స్థాయిలో చిన్న చిన్న సమస్యలు పెద్ద ఇబ్బందులు సృష్టిస్తున్నాయని, వాటికి శాశ్వత పరిష్కారం కోసం తాము పోటీ చేస్తున్నామని బీజేపీ అభ్యర్థులు చెబుతున్నారు. ప్రజలకు చేరువగా ఉండే నాయకులే కావాలని ఓటర్లు కోరుకుంటున్న నేపథ్యంలో యువత ప్రవేశం ఆశాజనకంగా కనిపిస్తోంది. ఈ ఎన్నికల్లో బిజెపి యువత మార్పు కోసం బరిలోకి రావడం స్థానిక ఎన్నికల్లో కొత్త శకానికి నాంది కావొచ్చు.



# ర్యాండ్ మైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకు రాలు కొర్ర లక్ష్మీ

**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త డిసెంబర్ 7**

నల్గొండ జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న మిర్యాలగూడ డివిజన్లో విధులు నిర్వహించనున్న సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని ఆదివారం గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకు రాలు, ఐఏఎస్ అధికారి కొర్ర లక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో పాటు, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య,జెడ్ పి సి ఈ ఓ శ్రీనివాస రావు,డి ఈ ఓ భిక్షపతి లు హాజరైన ఈ ర్యాండమైజేషన్ కార్య క్రమంలో మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని మండలాలలో విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించారు. రెండవ విడత మిర్యాలగూడ డివిజన్లోని అడవిదేవులపల్లి ,అనుముల, దామరచర్ల ,మాడుగులపల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం ,వేములపల్లి మండలాలలోని 2,418 పోలింగ్ కేంద్రాలలో రెండవ విడత ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలలో విధులు నిర్వహించేందుకు పివో ,ఓపిఓ రెండవ ఓపిఓ, మూడవ ఓపిఓలు మొత్తం కలుపుకొని 2898 మంది పివోలు, 3334 మంది ఓపిఓలు (20



శాతం రిజర్వ్ కలిపుకొని) అవసరం కాగా, ఆ మేరకు ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించడం జరిగింది. మొత్తం 2418 టీములు ఈ రెండవ విడత ఎన్నికలలో విధులు నిర్వహించనున్నాయి.ఎన్నికల పరిశీలకురాలు ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని పూర్తిగా ,క్షుణ్ణంగా పరిశీలించిన మీదటే పూర్తి చేయడం జరిగింది. కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్ ,ఈ జిల్లా మేనేజర్ దుర్గారావు, నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ ప్రతినిధి ప్రేమ్, పాల్గొన్నారు.

# తిప్పర్తి ప్రజలకు అందుబాటులో ఉంటా అభివృద్ధి చేస్తా

**బద్దం రజిత సుధీర్**



**తిప్పర్తి ప్రభాత వార్త డిసెంబర్ 7** వెంకటరెడ్డి గారి ఆశీస్సులతో తిప్పర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి బద్దం రజిత సుధీర్ గడప, గడపకు ప్రచారం కొనసాగించారు. వందలాదిమంది మహిళలు యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.తిప్పర్తి బస్టాండ్ సెంటర్ నుండి ప్రారంభించిన ఎన్నికల ప్రచార ర్యాలీ బీసీ కాలనీ, సత్తి రెడ్డి డొంక, పాత గ్రామపంచాయతీ, మసీదు, ఉయ్యాల వారి వీధి, సైదుబాయి గూడెం ల గుండా కొనసాగి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఆఫీసు వద్ద మీటింగు తో ముగిసింది.మీటింగును ఉద్దేశించి దీదిది అధికారం ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి, మాజీ సర్పంచు రొట్టెల రమేష్ ప్రసంగించారు. పదవిలో ఉన్నా లేకున్నా ప్రతినిత్యం ప్రజల మధ్యన, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న బద్దం సుధీర్ సేవలను ప్రోత్సహించడానికి సర్పంచ్ అభ్యర్థిని బద్దం రజిత సుధీర్ ను గెలిపిద్దాం అని అన్నారు. ఉన్నత విద్యావంతులైన రజితను గెలిపించండి. మంత్రి వెంకట రెడ్డి గారి సహకారంతో తిప్పర్తి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం. బద్దం సుదీర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు గత దశాబ్ద కాలంగా పనిచేస్తున్నాను. బద్దం రజితను గెలిపించండి. మంత్రి కోమటిరెడ్డి సహకారంతో మోడల్ విలేజ్ గా అభివృద్ధి చేసుకుందాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగింది. తిప్పర్తి సెంటర్ అభివృద్ధికి 14 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. రానున్న మూడు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి మరిన్ని నిధులు సాధించి గ్రామంలో డ్రైనేజీ, అంతర్గత రోడ్లు పనులు పూర్తి చేయించుకుందాం. అభ్యర్థి రజిత మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సుదీర్ సహచర్యంలో గ్రామంలోని ప్రజల సమస్యలు గమనిస్తున్నాను. మహిళలకు అవకాశం రావడంతో ప్రస్తుతం సర్పంచ్ అభ్యర్థి గా మీ ముందుకు వస్తున్నాను. సర్పంచిగా గెలిచిన అనంతరం ప్రతినిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ వస్తున్నాను. ఉంగరం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు గుండా సత్యనారాయణ, చింతకుంట్ల రవీందర్ రెడ్డి,జాకెట్ మోష, మాజీ ఎంపీటీసీలు కిన్నెర అంజి, పల్లె ఎల్లయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అధినేత ప్రశాంత్, కుక్కల రమేష్ రెడ్డి, గుండు శ్రీను, తండు సతీష్, గుండెబోయిన సైదులు, చెరువుపల్లి రాము,గోపి, లక్ష్మయ్య, బాలు, గౌస్, బాబర్, జాకటి భాస్కర్, పాశం పుల్లారెడ్డి, ఏశబోయిన పరశురాములు, ఏసోబు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

**కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాలు అభివృద్ధి**

**నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి**

**నల్గొండ రూరల్ డిసెంబర్ 07, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండ మండలంలోని చెన్నుగూడెం దమ్మన్న గూడెం, నర్సింగ్ బట్ల, దండంపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో జరిగిన ప్రచార కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సర్పంచు లుగా గెలిస్తే ఆ గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. గ్రామాలలో రోడ్లు, సీసీ రోడ్లు, మురుగు కాలువలు తదితర అన్ని సమస్యలను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. గతంలో ఉన్న ప్రభుత్వం గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. గ్రామాలలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన అభివృద్ధి పనులే తప్ప బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలిస్తే గ్రామ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థికి మెజార్టీ ఎక్కువ వస్తే తాను ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామాభివృద్ధికి పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. నల్గొండ మండలంలో గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన వెంటనే ఆయా గ్రామాలలో అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈనెల 11న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చెన్నుగూడెం సర్పంచ్ అభ్యర్థి మర్రి సతీష్ యాదవ్, నర్సింగ్ బట్ల నుంచి జకిరా, దండంపల్లి నుంచి మల్లబోయిన ఆంజనేయులుతో పాటు అన్ని గ్రామాలలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను, వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

# ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఎస్ఐ శంకర్

**నల్గొండ రూరల్ డిసెంబర్ 07, ప్రభాతవార్త:**



ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శంకర్ హెచ్చరించారు. గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఆదివారం నల్గొండ మండలం ఖాజీ రామారం గ్రామపంచాయతీలో ఎన్నికల నియమావళిపై ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, యువతకు, అవ గాహన కార్యక్రమం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. గ్రామంలో ఎన్నికల ప్రచారం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, ఓటర్లను ప్రలోభాలకు, ఇబ్బందులకు గురి చేసిన 100 కు డయల్ చేయాలని సూచించారు. అదేవిధంగా ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన, సోషల్ మీడియాలో ప్రేరేపిత పోస్టులు వ్యక్తిగత పోస్టులు కించపరిచే విధంగా పెట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామస్తులు శాంతి యుతంగా ప్రచారం నిర్వహించుకోవాలని, మద్యం, ధన ప్రభావంతో ఓటర్లను ప్రలోభాలకు గురుచేయొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మొగిలి సతీష్, రామ్ రెడ్డి, గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధులు, పోటీ అభ్యర్థులు, గ్రామస్తులు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అమ్మాయిలు ఆత్మరక్షణ కొరకు దేహదారుఢ్యం కలిగి ఉండాలి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 07**

నేటి సమాజంలో ఆత్మ రక్షణ కొరకు ప్రతి ఒక్క విద్యార్థిని, యువతి, మహిళా అందరూ కూడా దేహదారుఢ్యం, అదే విధంగా కరాటే వంటి ఆత్మరక్షణ విద్యలను నేర్చుకొని ఉండాలి అని రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ పౌండర్ ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ షి టీం బ్రాండ్ అవేర్నెస్ నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ, మహిళా అధ్యక్షురాలు కరాటే బ్లాక్ బెల్ట్ 7 లక్ష్మీ సామ్రాజ్యం రవి మాస్టర్ దంపతులు అన్నారు. శనివారం నార్కెట్పల్లిలోని నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యాలయాన్ని డా.లింగం గౌడ్ ఇంటికి వచ్చి సందర్శించారు. లింగన్ గౌడ్ సేవారంగంలో ఇప్పటివరకు పొందిన బహుమతుల ప్రదర్శనను ఫోటో ఎగ్జిబిషన్లో పరిశీలించి ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 370 అవార్డులు తీసుకొని, 810 మంది విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించిన లింగం గౌడ్ సేవలు స్థానికులు తప్పకుండా వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత మచిలీపట్నం (బందర్) నర్రా నారాయణ, నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ ఈసీ మెంబర్ బండారు రాజ్యలక్ష్మీ రాంబాబు, నడింపల్లి రమేష్, పోతుగంటి సరోజ, ఒర్సు దేవేంద్ర, ఇసం శ్రావణి, బొబ్బిళ్ళ నవ్య, లక్ష్మణ్, సంతోషి, రాజు పాల్గొన్నారు.



## ప్రపంచీకరణ పేరుతో జరిగే విధ్వంసాన్ని ఆపాలి

**తెలంగాణ సాహితీ సంస్థ రాష్ట్ర కార్యదర్శి ఆనంద చారి**

**భువనగిరి రూరల్ డిసెంబర్ 7 ప్రభాతవార్త :**

ప్రపంచీకరణ, గ్లోబలైజేషన్ ల పేరుతో మానవ సంబంధాల మధ్య జరిగే విద్వేషాలను నిరోధించుటకు తెలంగాణ సాహితీ సంస్థ కృషి చేయాలని సంస్థ రాష్ట్ర కార్యదర్శి కె ఆనందాచారి కోరారు. ఆదివారం భువనగిరి పట్టణ శివారులోని తెలంగాణ హోటల్ లో నిర్వహించిన జిల్లా తెలంగాణ సాహితీ సంస్థ ఆవిర్భావ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు.నేటి పాలకులు దేశంలో ప్రపంచీకరణ, గ్లోబలైజేషన్ పేరుతో మన సంస్కృతి, సాంప్రదాయాలు, పండుగలు, ఆహార పదార్థాలను మార్చివేసి , వస్తువుల వినియోగం పెంచారని అన్నారు. ప్రపంచీకరణ అనేది పేదవాన్ని దోచుకోవడానికి, కార్పొరేట్ సంస్థలను బలోపేతం చేయడానికే ఉపయోగపడుతున్నాయని,పాలకులు, కార్పొరేట్ సంస్థల కారణంగా నేటి యువత ఉద్యోగం, భద్రత కోసం రోజుకు 14 గంటలు పని చేస్తున్నారని,



ఇలాంటి శ్రమ దోపిడీ ,విష సంస్కృతి, సాంప్రదాయాలు మారాలని, కవులు కళాకారులు, రచయితలు, సాహితీవేత్తలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ సాహితీ జిల్లా సంస్థ బాధ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్, సభ్యులు ఏభూషి నర్సింహా, మధు మోహన్, హనుమంతు, కొడారి వెంకటేష్, ముత్తి రెడ్డి, వెంకన్న , ఉప్పలయ్య, రాజేందర్,ముత్యాలు, రాజు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పదునెట్టంబడి మహా పడిపూజ

**బీబీనగర్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**



మండలంలోని కొండమడుగు గ్రామంలో అరిగే వెంకటేష్ గురుస్వామి 18 వ మహా పడిపూజ మహోత్సవం ఆదివారం గురు స్వాములు సాగర్, బాబు గురుస్వామి, ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి పాల్గొన్ని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యర్కల సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుర్వీ వేణు గౌడ్, బిజెపి సర్పంచ్ అభ్యర్థి కడెం పాండురంగం, బిఆర్ఎస్ అభ్యర్థి కనకపోయిన గోపాల్, మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు, మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారి, మాజీ ఎంపీటీసీ కడెం చంద్రశేఖర్, వివిధ గ్రామాల గురు స్వాములు, కొండమడుగు సన్నిధానం స్వాములు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎకగ్రీవమైన వార్డులో ఎలక్షన్ నిర్వహించాలంటూ నాయకుల నిరసన

**బీబీనగర్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**



ఎకగ్రీవమైన వార్డులో ఎలక్షన్ నిర్వహించాలంటూ వార్డు నాయకులు నిరసన చేపట్టారు. బీబీనగర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతిలో సర్పంచ్, 14 వార్డులకు వివిధ పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్లను దాకలు చేసారు. గ్రామ పంచాయతిలో 4 వ వార్డులో వివిధ పార్టీల నుండి ముగ్గురు అభ్యర్థులు వార్డులో పోటీ చేసేందుకు నామినేషన్ దాకలు చేయగా అందులో ఇద్దరు శనివారం వారి నిమినేషన్ను విత్డ్రా చేసుకున్నారు. దీంతో వార్డులో ఉన్న ఒక్క అభ్యర్థి ఎకగ్రీవమయ్యాడు. ఆదివారం ఉదయం విత్డ్రా చేసుకున్న అభ్యర్థితో పాటు వార్డు నాయకులు గ్రామ పంచాయతి కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి వార్డులో ఎలక్షన్ నిర్వహించాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్డ్రా చేసుకున్న అభ్యర్థిని భయభ్రాంతులకు గురి చేసారని ఆరోపిస్తూ వార్డులో ఎలక్షన్ నిర్వహించాలని ఈ విషయమై ఎలక్షన్ అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

# సచ్ఛంద సంస్థలతో బ్రహ్మకుమారీస్ ఒప్పందం

**సమాజ సేవకులకు బ్రహ్మకుమారీస్ శిక్షణ చేయూత**

**తసచ్ఛంద సంస్థల నిర్వాహకులకు ఘనంగా సన్మానం**

**పెద్ద సంఖ్యలో హాజరైన తెలుగు రాష్ట్రాల సేవా సంస్థలు**

**సచ్ఛంద సంస్థల ఐక్యత కోసం పిలుపు**

**బీబీనగర్ డిసెంబర్ 7 ప్రభాతవార్త:**



సమాజంలోని వివిధ రంగాల్లో కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు ఐక్యమైతే అద్భుత ప్రగతి సాధ్యమవుతుందని వక్తలు పిలుపునిచ్చారు. స్వచ్ఛంద సంస్థలు భౌతిక సేవలతో పాటు ఆధ్యాత్మికతను జోడించినట్లయితే సమాజంలో శాంతి,ఆనందాలు వృద్ధి చెందుతాయని అన్నారు.బీబీనగర్ సమీపంలోని బ్రహ్మకుమారీస్ సైలెన్స్ రిట్రీట్ సెంటర్లో ఆదివారం స్వచ్ఛంద సంస్థల సమ్మేళనం నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల నుంచి నుంచి వందలాది స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు.సైలెన్స్



రిట్రీట్ సెంటర్ డైరెక్టర్లు బి.కె. రాజ్ కుమారీ,బి.కె.సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమ్మేళనంలో బ్రహ్మకుమారీస్ అంతర్జాతీయ ముఖ్య కేంద్రం నుంచి వచ్చిన సామాజిక సేవా నిపుణులు ఎన్.జీ.ఓ ప్రతినిధులకు వ్యక్తిత్వ,మానసిక వికాసం, జీవన నైపుణ్యాల గురించి వివరించారు. సదస్సు అనంతరం సమాజ సేవకులందరికీ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.బాల వికాస, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, ఎం.వి.ఫౌండేషన్,రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్, కస్తూర్బా తదితర విద్య,వైద్యం,మహిళా శిశు సంక్షేమం తదితర రంగాల్లో కృషిచేస్తున్న వందకుపైగా సంస్థలతో శిక్షణా కార్యక్రమాల కోసం ఒప్పందం చేసుకున్నారు.తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాల్లో గ్రామ స్థాయి వరకు విస్తరించి ఉన్న బ్రహ్మకుమారీస్ సేవాకేంద్రాల్లో సామాజిక సేవకులకు ఉచితంగా నైపుణ్యాల శిక్షణ అందిస్తామని,ఎన్.జి.ఓల సేవలకు అన్ని విధాలా చేయూత అందిస్తామని చెప్పారు. బ్రహ్మకుమారీస్ అంతర్జాతీయ కేంద్రం సోషల్ వింగ్ వైస్ చైర్మన్ బి.కె.ప్రేమ్, బి.కె.వీరేందర్, బి.కె.అవతార్,బి.కె.గిరీశ్, బి.కె.పూనమ్, బి.కె.వందన, బి.కె. జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.




## నిబంధనలకు లోబడి ప్రచారం చేసుకోవాలి

**.ఎన్నికల నియమావలి పై అవగాహన కల్పించిన డిఎస్పీ రాజశేఖర్ రాజు**

**మిర్యాలగూడ, డిసెంబర్ 7 ప్రభాతవార్త**



స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రచారం చేసుకోవాలని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు అన్నారు. ఆదివారం దామరచర్ల మండల కేంద్రంలోని జడ్పీఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సోషల్ మీడియా వేదికగా ఇతర పార్టీలను వ్యక్తులను కించపరిచే విధంగా పోస్టులు పెట్టొద్దన్నారు. ఓటర్లను ప్రలోబ పెట్టడం,భయపెట్టడం చేయొద్దన్నారు. పోలింగ్ రోజు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో అభ్యర్థులు ప్రజలు ఉండాలన్నారు. ఘర్షణలకి దిగితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కౌంటింగ్ అనంతరం ర్యాలీలు ఊరేగింపులు నిషేధం అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్, వాడపల్లి ఎస్సై ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,ఏ ఎస్ ఐ కోడిరెక్క జోజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచీకరణ పేరుతో జరిగే విధ్వంసాన్ని ఆపాలి

**కే. ఆనందాచారి తెలంగాణ సాహితీ సంస్థ రాష్ట్ర కార్యదర్శి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**



నేడు ప్రపంచీకరణ, గ్లోబలైజేషన్ ల పేరుతో మానవ సంబంధాల మధ్య జరిగే విద్వేషాలను నిరోధించుటకు తెలంగాణ సాహితీ సంస్థకృషి చేయాలని తెలంగాణ సాహితీ సంస్థ రాష్ట్ర కార్యదర్శి కె ఆనందాచారి కోరారు. ఆదివారం భువనగిరి పట్టణ శివారులోని తెలంగాణ హోటల్ లో జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ సాహితీ సంస్థ ఆవిర్భావ" సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేటి పాలకులు దేశంలో ప్రపంచీకరణ, గ్లోబలైజేషన్ పేరుతో మన సంస్కృతి, సాంప్రదాయాలు, పండుగలు , తినే తిండిని మార్చివేసి , వస్తువుల వినిమయం పెంచారని ఆయన అన్నారు. ప్రపంచీకరణ అనేది పేదవాన్ని దోచుకోవడానికి, కార్పొరేట్ సంస్థలను బలోపేతం చేయడానికే ఉపయోగపడుతున్నాయని ఆయన అన్నారు. పాలకులు సనాతన ధర్మం పేరుతో అంటరానితనం , అస్పృశ్యత ను పెంచి పోషించాలని చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థల కారణంగా నేటి యువత ఉద్యోగం, భద్రత కోసం రోజుకు 14 గంటలు పని చేస్తున్నారని, ఇలాంటి శ్రమ దోపిడీ , విష సంస్కృతి, సాంప్రదాయాలు మారాలని, కవులు కళాకారులు, రచయితలు, సాహితీవేత్తలు, సామాజిక కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ సాహితీ యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ బాధ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్, సభ్యులు ఏభూషి నర్సింహా, మధు మోహన్, హనుమంతు, కొడారి వెంకటేష్, ముత్తి రెడ్డి, వెంకన్న , ఉప్పలయ్య, రాజేందర్, నాగభూషణం , ముత్యాలు, రాజు తదితరులు పాల్గొన్నారు

మిర్యాలగూడ వార్త



# పట్టణ పారిశుద్ధ్యానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**మిర్యాలగూడ, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్డు ప్రధాన రహదారిపై కూరగాయల మార్కెట్ పరిసరాలను ఆదివారం ఉదయం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూపారిశుధ్య పనులను పరిశీలించి పారిశుధ్య కార్మికులతో మార్కెట్ లోని రైతులతో కలిసి మాట్లాడారు. మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రం చేసి శానిటేషన్ చేయాలని అదేశించారు. మార్కెట్ పరిసరాలలోని రహదారిపై ఆకుకూరలు విక్రయించే రైతులు చిరు వ్యాపారులు ట్రాఫిక్ ఇబ్బంది కాకుండా ప్రమాధాలు జరగకుండా.. రోడ్డుకు



ఇరువైపులా ఫుట్ పాత్ లైన్ దాటకుండా ఉండాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆదరించండి అభివృద్ధి చేస్తా

**యాద్గార్ పల్లిసర్పంచ్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి**

**మిర్యాలగూడ డిసెంబర్ 7, ప్రభాత వార్త:**

ఆదరించండి అభివృద్ధి చేస్తానని యాద్గార్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఆదివారం గ్రామంలో ఉన్న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రచారాన్ని ప్రారంభించిన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. సిపిఎం, సిపిఐ పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం చెశారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, సిపిఐజిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, అప్పన బోయిన వెంకటయ్య, కన్నె కంటి రామకృష్ణ, వస్కుల గోపి, పుల్లయ్య, బంటు రామస్వామి, రామచంద్రు,



సోమరాజు, చంద్రమౌళి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుముల మండలంలో 4 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం

**ఎన్నికల బరిలో 62 మంది సర్పంచ్, 283 మంది వార్డు అభ్యర్థులు**

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 7 :**

అనుముల మండలం రెండో విడత గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో నాలుగు గ్రామ పంచాయితీల స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మండలంలోని నాయుడుపాలెం కందుల మదన్ మోహన్ రెడ్డి(కాంగ్రెస్ ), శ్రీనాధపురం మల్ రెడ్డి సీతమ్మ(కాంగ్రెస్), వంగవానికుంట తండా మెగావత్ లక్షి ్మ (కాంగ్రెస్), కాశి వారి గూడెం కరీం షేక్(బీఆర్ఎస్) లు ఏకగ్రీవం అయ్యారు. మండల పరిధిలో మొత్తం 24 గ్రామ పంచాయతీలకు గాను 4 గ్రామ పంచాయితీ సర్పంచ్ స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవం కాగా, మరో 19 స్థానాలకు ఈనెల 14 న పోలింగ్ జరగనుంది. ఇందులో పేరూరు గ్రామ పంచాయితీలో రిజర్వేషన్ ప్రక్రీయ సక్రమంగా లేకపోవడంతో ఇక్కడ గ్రామస్తులు ఎన్నికలను బహిష్కరించారు. దీంతో పేరూరు గ్రామ



పంచాయితీ ఎన్నికకు వాయిదా పడింది. ఇది ఇలా ఉంటే అనుముల మండల పరిధిలోని 19 గ్రామ పంచాయతీల్లో 62 మంది సర్పంచ్అభ్యర్థులు, 202 వార్డుల్లో 66 ఏకగ్రీవం కాగా 136 వార్డులకు గాను 283 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

**:కొండమల్లేపల్లి సీఐ నవీన్ కుమార్ గుర్రంపోడు,**

**ప్రభాతవార్త డిసెంబర్ 7**



: గ్రామ పంచాయతీ ఎన్నికలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్, గుర్రంపోడు ఎస్ఐ పసుపులేటి మధు అన్నారు. ఆదివారం మోసంగి మరియు తెరాటి గూడెం గ్రామాలలో గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ ను ఉద్దేశించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నిష్పాక్షి కంగా, శాంతియుతంగా ఎన్నికల్లో పాల్గొనాల్సిన అవసరం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలు, ఎన్నికల సమయంలో నిషేధిత కార్యకలాపాలపై వివరించారు.గ్రామ ప్రజలను ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించాలని, సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు,వ్యాఖ్యలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు

## జిపిఓల జిల్లా కమిటీ కన్వీనర్ గా నజీర్ ఎన్నిక

**నిడమనూరు ప్రభాతవార్త డిసెంబర్7**



తెలంగాణ గ్రామ పాలన అధికారుల(బిశివీ) సంఘం జిల్లా కన్వీనర్ గా నిడమనూరు మండలానికి చెందిన సయ్యద్ నజీర్ నియమితులయ్యారు. ఆదివారం నల్లగొండ జిల్లా లో జరిగిన ఆ సంఘం సమావేశం లో సయ్యద్ నజీర్ జిపిఓల సంఘం జిల్లా కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా జిపిఓ ల కార్యవర్గ సభ్యులుగా పాతకోటి సైదులు ను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక జిపిఓ ల రాష్ట్ర కార్యదర్శి దాసరి వీరన్న,ఉపాధ్యక్షులు నరసింహారావు,జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సిరిగిరి కుమార్ రెడ్డి, నాయబ్ తాసిల్దార్ రామకృష్ణ,సమక్షంలో ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా సయ్యద్ నజీర్ జిపిఓల జిల్లా కన్వీనర్ గా నియమితులైన సందర్భంగా నిడమనూరు మండల సంఘం నాయకులు మాతంగి సురేష్, నిడిగొండ నరేష్, పరంగి సరిత, ఎస్ కే భాషా, పి ప్రసాదరావు, జి శ్రీను తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## నిలిచిన సర్పంచ్ ఎన్నిక

**మాడుగులపల్లి, డిసెంబర్ 07ప్రభాత వార్త**

స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నిక, రెండవ విడత తో భాగంగా మాడుగులపల్లి మండలంలో జరగాల్సిన ఇందుగుల గ్రామ సర్పచ్ ఎన్నిక వాయిదాపడినట్లు అధికారులు తెలిపారు. ఈ విషయం పై భాధిత సర్పంచ్ అభ్యర్థి చింతమళ్ల కల్పన మాట్లాడుతూ, ఇందుగుల గ్రామ ఓటరు జాబితాలో తన పేరు లేదన్న కారణం తో, స్క్రూటినిలో అభ్యర్థిత్వాన్ని రద్దు చేయగా, బాధితురాలు సబ్ కలెక్టర్ కు, జిల్లా ఎన్నికల అధికారులకు పిర్యాదు చేసిన ఫలితం లేక పోగా,బాధిత అభ్యర్థి హైకోర్టును ఆశ్రాయించగా, కోర్టు ఈ నెల 15 వ తారీఖు వరకు ఇందుగుల గ్రామ పంచాయితీ ఎన్నికను తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు నిలిపి వేసినట్లు, అభ్యర్థులకు ఎలాంటి గుర్తులను కేటాయించలేదని అధికారులు తెలిపారు.

## ఐదుగురు సర్పంచులు ఏకగ్రీవం

**మాడుగులపల్లి, డిసెంబర్ 07ప్రభాతవార్త**

మాడుగులపల్లి మండలంలోని 5 గ్రామాల లో సర్పంచులు ఏకగ్రీవం కాగా, నల్లగొండ నియోజకవర్గం పరిధిలోని, చెర్వు పల్లి, కొత్తగూడెం, దాచారం 3 సర్పంచులు గాను, సాగర్ నియోజకవర్గం నుంచి గజలా పురం, మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి పోరెడ్డి గూడెం సర్పంచ్ ఏకగ్రీవం ఆయనట్లు,అభంగాపురం గ్రామ సర్పంచ్ గా, అభ్యర్థులు ఎవరు నామినేషన్ వేయలేదని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వంశీదర్ తెలిపారు. కాగా ఏకగ్రీవం అయిన ఐదు గ్రామాల అభ్యర్డులు కాంగ్రెస్ బలపర్చిన వారు కావడం తో వారిని పార్టీ పెద్దలు అభినదించినట్లు తెలిపారు.

## గ్రామ పాలన అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.

**త్రిపురారం,డిసెంబర్ 7. ప్రభాతవార్త:.**



గ్రామస్థాయిలో రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ పాలన అధికారుల సమస్యల పరిష్కారానికి అందరి కృషి చేస్తానని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అందరిపళ్ళ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఇటీవల ప్రకటించిన జిల్లా కమిటీ లో మండలంలోని మాటూరు గ్రామ పాలనాధికారిగా పనిచేస్తున్న పల్లా ప్రవీణ్ కుమార్ కు స్థానం కల్పించినట్టు సంఘం రాష్ట్ర నాయకులు లక్కుమల్ల నరసింహారావు, దాసరి వీరన్నలు తెలిపారు. ఈ సందర్భంగా పల్లా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన గ్రామ పాలన అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ సంఘ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయనను టీ జి ఆర్ ఎస్ ఏ నాయకులు రామకృష్ణ, కుమార్ రెడ్డి, సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు రూప్ రావు, నజీర్, శ్రీరాములు, దర్శ రవీందర్ తదితరులు అభినందించారు.

## ఏకగ్రీవ సర్పంచులకు ధ్రువపత్రాలు అందజేత.

**త్రిపురారం,డిసెంబర్ 7. ప్రభాతవార్త :.**

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు చేసిన అనంతరం ఉపసం హ రణల అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులకు ఆది వారం ఆయా క్లస్టర్ల రిటర్నింగ్ అధికారులు ఎన్నిక ధృ వ పత్రాలు అందజేశారు. మండలంలోని 32 గ్రామపంచాయతీలలో ఏకగ్రీవమైన ఎనిమిది గ్రామపంచాయతీలో ఉప సర్పంచ్ ల ను సైతం ఎన్నుకున్నట్లు అధికారులు తెలిపారు. లోక్యా తండా నేనావత్ జ్యోతి, రూప్లా తండా ధనావతు రఘు, కుంకుడు చెట్టు తండా పానుగోతు కిషన్, వస్రా ం తండా ధనావత్ లలిత, బడాయి గడ్డ దానవత్ సైదా నాయక్, అల్వాలపాడు రమావత్ బుజ్జి, మర్రిగూడెం బిట్టు సింధు, సత్యం పాడు తండా భూక్యపావని లకు సర్పంచులుగా ఏకగ్రీవ ఎన్నికైనట్లు ఫారం 29 ధృ వ పత్రాలు అందజేసినట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి తెలిపారు.

## నిజాం ప్రభుత్వంపై పోరాడిన యోధుడు సాయన్న



హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 7, ప్రభాతవార్త:

నిజాం ప్రభుత్వంపై పోరాడిన ధీరుడు పండగ సాయన్న ముది రాజ్ అని పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు అన్నారు. ఆదివారం పట్టణంలోని టౌన్ హాల్లో పండగ సాయన్న ముది రాజ్ 125 వ వర్ధంతిని నాయకు లు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సాయ న్న ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ తెలంగాణ స్వాతంత్ర పోరా టం లో పేదల పక్షాన పోరాడి నిజాం దొరల సంపదను పేద ప్రజ లకు పంచిన ఘనత సాయన్న ముదిరాజ్ ది అన్నారు. ఆయన ఆశయ సాధ నకు కృషి చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు పిట్టల రవి, సతీష్ గోపి, ములక లపల్లి సీతయ్య, రవి మధు, కొం డలు, సాయి, శ్రీను వెంకయ్య, అప్పారావు, సైదులు బాలు, ముత్యాలు కంటూ నాగరాజు, కొండలు తదితరులు పాల్గొన్నా రు

## ఆత్మహత్యలు వద్దు ఉద్యమాలతో హక్కులను సాధిద్దాం



హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 7, ప్రభాతవార్త :

బీసీ హక్కుల సాధన కోసం ఆత్మహత్యలు వద్దని పోరాడి సాధించుకుందామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాసరావు అన్నా రు. బీసీలకు 42 శాతం రిజర్వేష న్ అమలుపరిచే విషయం లో అన్యాయం జరిగిందని నిప్పంటిం చుకొని హైదరాబాదులో ఆత్మహ త్యకి పాల్పడిన ఈశ్వర్ చారిని స్మరిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్ నగర్ పట్టణం లోని ఇందిరా చౌరస్తాలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షే మ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస రావు మాట్లాడుతూ బీసీల కో సం తన ప్రాణాలర్పించిన ఈశ్వర్ చారి ప్రతి బీసీ గుండెల్లో చిరస్థా యిగా నిలిచిపోతారని అన్నారు ఈశ్వరచారి ప్రాణ త్యాగాన్ని గుర్తించి ప్రభుత్వం అయన కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా తో పాటు కుటుం బం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీ ఉద్యమాన్ని ప్రభుత్వం గుర్తించి బీసీ రిజర్వేషన్ కోసం అఖిలపక్షంతో చర్చించి రిజర్వే షన్ అమలు చేయాలన్నారు. దివంగత ఈశ్వరచారికీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమి టీ తరపున నివాళులర్పిస్తు కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షు లు, నాయకులు ఒరుగంటి మ ధు, చేపూరి నరసింహచారి, చిల కరాజు అజయ్ కుమార్, కర్నే కృష్ణ, శెట్టి శ్రీనివాస్, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్, కొట్టు శేఖర్, ఎస్.కె.హసన్ మియా,సైదులు యాదవ్, కాలువ పెద్ద వెంకటే శ్వరావు బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన నాగమణి

మేళ్ళచెరువు డిసెంబర్7 ప్రభాతవార్త:



మండలంలోని మంగళికుంటతండా గ్రామపంచాయితీ సర్పంచ్గా భూక్యా నాగమణి పెదరవి (కాంగ్రెస్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ నుంచి సర్పంచ్ అభ్యర్థి నాగమణి ఒక్కరే నామినేషన్ వేసారు. ఇదే గ్రామపంచాయితీలో ఉన్న 6 వార్డులకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపసర్పంచ్ 4వ వార్డుకు చెందిన భూక్యా రమేశ్ను ఎన్నుకున్నారు. గ్రామములో ఐకమత్యంగా సర్పంచ్, ఉపసర్పంచ్, అన్ని వార్డులు ఏకగ్రీవం అయిన సందర్భముగా గ్రామప్రజలు, గ్రామపెద్దలు, స్థానిక కార్యదర్శి, మండల అధికారులు, ఎన్నికల అధికారులు హర్షం వ్యక్తంచేసి అభినందించారు.

## ఘనంగా శ్రీ సూర్యదేవునికి అర్చనలు, ఆరాధనలు



మేళ్ళచెరువు డిసెంబర్ 7 ప్రభాతవా ర్త

స్థానిక శ్రీగోధా, భూలీల సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీనగర్యాలనీలో గల శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి, ప్రియానగర్లో గల శ్రీకోదండ రామస్వామి ఆలయాలలో ఆదివారం సంధర్భముగా శ్రీసూర్యదేవునికి అర్చనలు, ఆరాధనలు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, విశేష అర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్ళన్నక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్శేషు, స్వర్ణయాజ్ వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవనకుమారాచార్యులు మరియు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మేళ్ళచెరువు మండలంలో 27 వార్డులు ఏకగ్రీవం

మేళ్ళచెరువు డిసెంబర్ 7 ప్రభాతవార్త:

మండలంలోని16గ్రామపంచాయితీలలో 152 వార్డులు ఉండగా 27 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. ఆదివారం అధికారులు అందించిన సమాచారం ప్రకారం వెంకట్రామాపురం గ్రామ పంచాయితీలో 8 వార్డులు, యతిరాజాపురంతండాలో 8 వార్డులు, మంగళికుంటతండాలో 6 వార్డులు, కప్పలకుంటతండాలో 2 వార్డులు, రేవూరులో 1వార్డు,. నల్లబండగూడెంలో 2వార్డులు మొత్తం మీద 27 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. వెంకట్రామాపురం 1వ వార్డు చిన్నపంగు సురేష్, 2 చింతకుంట్ల లక్ష్మారెడ్డి, 3 బేతా వెంకటరెడ్డి, 4 షేక్ నాగూల్బీరా, 5 షేక్ జహరాబీ, 6 షేక్ ఖాశింబీ, 7 షేక్ కరీంసాహెబ్, 8 కలసాని కళావతి. యతిరాజాపురంతండా గ్రామపంచాయితీలో 1వ వార్డు భూక్యా ప్రమీల, 2 ధరావతు త్రివేణి, 3 బాణావతు శారద, 4 ధరావతు బాలా, 5 ధారావతు శంకర్, 6 బాణోతు సైది, 7. ధారావతు చీనా, 8 గుగులోతు శంకర్. మంగళికుంట తండా గ్రామపంచాయితీలో 1వ వార్డు భూక్యా సరోజిని, 2 భూక్యా బాలోజి, 3 భూక్యా లక్ష్మి, 4 భూక్యా రమేశ్, 5 భూక్యా భాస్కర్, 6 భూక్యా లచ్చిరాం. కప్పలకుంటతండాలో 1వ వార్డు గుగులోతు సక్కుబాయి, 2 బాణోతు గంగ. రేవూరులో 2వ వార్డు నేరేళ్ళనర్సింహారావు నల్లబండగూడెంలో 6వ వార్డు కస్తాల సీతయ్య, 7 కొండా నాగరత్నం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.





## ఈశ్వర చారి మృతి పట్ల నివాళి



హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 07,ప్రభాతవార్త:

బీసీ రిజర్వేషన్ కోరుతూ ఈశ్వర సాయి చారి ప్రాణ త్యాగం చేయడం బాధాక రమని జనసేన పార్టీ నాయకు లు గాజున బోయిన సైదులు యాదవ్, షేక్ హస్సన్ మియా లు అన్నారు. ఆదివారం ఇందిరా చౌక్ లో బీసీ ఉద్యమకారుడు దివంగత ఈశ్వర సాయి చారి చిత్ర పటానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు 42 రిజర్వేషన్ కల్పించాలని కోరారు. బీసీ రిజర్వేషన్ కోసం అన్నీ పార్టీ లు కదలాలని కోరారు. ఈశ్వరా చారి కుటుంబానికి ప్రభుత్వం వెంటనే 50 లక్షల రూపాయలు అందజేసి కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో జనసేన పార్టీ నాయకు లు గుణగంటి నాగరాజు, ములక లపల్లి హరి, తోట ఆకాష్, ధూళి పాల ఉదయ్, యల్లావుల వీర బాబు, అల్లవుద్దిన్, రాజు, ఆ త్కూరి సుధాకర్ పాల్గొన్నారు.

## రెండు నామినేషన్ల తిరస్కృతి

నేరేడుచర్ల డిసెంబర్ 7 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలో రెండు నామినేషన్ల ను తిరస్కరించినట్లు ఎండిఓ సోమ సుందర్ రెడ్డి ఆదివారం తెలిపారు, మండలంలో 19 గ్రామపంచాయతీలకు సర్పంచ్ పదవికి 132 నామినేషన్స్, 168 వార్డు సభ్యులకు365 నామినేషన్లు దాఖలు కాగా 30 వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ నామినేషన్లలో బూర్గుల తండాలోని నాలుగవవార్డులో ఎస్ టి మహిళకు గాను పురుషుడు నామినేషన్ వేయగా ,జాన్ దిన్నలో రెండ వార్డుకు ప్రతిపాదించే బదులు మూడవ వార్డుకు ప్రతిపాదించడం వలన ఈ రెండు తిరస్కరించారు, ఈ రెండు వార్డులకు కూడా రెండు నామినేషన్ లే రావడంతో నామినేషన్ల తిరస్కరణ అనంతరంఈ రెండు వార్డులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎండిఓ తెలిపారు, మండలంలో మొత్తం 32 వార్డులు ఏకగ్రీవం అయినాయి

## శివాలయంలో ఆరుద్ర అభిషేకాలు

నేరేడుచర్ల డిసెంబర్ 7 ప్రభాతవార్త



ఆరుద్ర నక్షత్రంలో పరమశివుడికి అభిషేకం చేస్తే చక్కటి ఫలితం పొందవచ్చుని నమ్మకంతో ఆదివారం నేరేడుచర్ల లోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఆరుద్రభిషేకాలు చేశారు, శివుని విశ్వ నృత్యాన్ని స్మరించుకునేందుకు సృష్టి సంరక్షణ విధ్వంసం విశ్వం యొక్క శాశ్వత చక్రమే ఆరుద్ర దేవతల ఆచార స్నానమే అభిషేకం, ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో పాలు పెరుగు తేనె నెయ్యి పంచదార తదితరాలతో వేదమంత్రాలతో అభిషేకం చేసి బిల్వపత్రాలను పూలను సమర్పించారు, అనంతరం వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించిన అన్నపూర్ణ విశ్వేశ్వరుడిని అత్యధిక సంఖ్యలో భక్తులుదర్శించుకున్నారు, భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు పర్యవేక్షించారు

## జ్యోజిరెడ్డి ఐదో వర్ధంతి సందర్భంగా నివాళులు

పాలకవీడు,నవంబర్,7,ప్రభాతవార్త

సీనియర్ నాయకులు అమరజీవి గుండ్ర జ్యోజి రెడ్డి ఐదో వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పిస్తున్న సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ సిపిఎం సీనియర్ డివిజన్ నాయకులు గుండ్ర జోజి రెడ్డి 5వ వర్ధంతిని గుడుగుంట్ల పాలెం లో ఘనంగా నిర్వహించడం జరిగింది వారి చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకీడు మండల ప్రాంతంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడి ప్రజాతంత్ర ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లాడని అంతేకాకుండా అనేక నిర్బంధాలు వచ్చినప్పుడు నిర్బంధాలు లెక్కచేయకుండా ఎర్రజెండాను కాపాడడంలో అతని పాత్ర మరువలేని ఆయన కొనియాడారు ఆయన ఆశయాలు సాధించాలంటే రాబోయే పంచాయతీ ఎన్నికల్లో సీపీఎం పార్టీని ప్రజలు గెలిపించాలని ఆయన కోరారు సిపిఎం పార్టీ గెలుపు ఆయనకు మనం ఇచ్చే ఘనమైన



నివాళిని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దొంగల వెంకటయ్య మండల నాయకులు దిద్దకుంట్లపురుషోత్తం రెడ్డి రామ్ రెడ్డి కుమార్రె సుజాత మరియు అల్లుడు రామిరెడ్డి తదితరులు శ్వేత సుశీల పాల్గొన్నారు.

# జన్మ సార్ధకం చేసుకునేందుకు కన్న తల్లి జన్మదిన వేడుకలు

**.రాజాపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త:**

రాజాపేట మండల కేంద్రానికి చెందిన మార్త కుటుంబ సభ్యులు కన్న తల్లి రుణం తీర్చుకునే విధంగా ఆదర్శంగా నిలిచే అద్భుత కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. రాజాపేట లోని ఫంక్షన్ హాల్ లో కీర్తిశేషులు మార్త వాసుదేవ్ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వాసుదేవ్ భార్య మార్త సిద్ధమ్మ 75వ జన్మదిన సందర్భంగా ఆమెకు ఈ అద్భుత కార్యక్రమాన్ని



నిర్వహించి కుమారులు, కుమార్తెలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించి పాల్గొన్న వారందరి చేత అభినందనలు పొందారు. అక్షరమాలతో అమ్మ ప్రాధాన్యతను తెలుపుతూ మార్త జగదీష్ ప్రత్యేకంగా రచించి రూపొందించి ఫోటోను పాల్గొన్న వారందరికీ అందజేసి సత్కరించారు. మొదటగా అల్పాహారంతో కార్యక్రమం ప్రారంభించి జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న మార్త సిద్ధమ్మ ను ప్రత్యేక వాహనంలో పూలు చల్లుతూ ఘన స్వాగతం పలుకుతూ కోలాటం ఆడుతూ, నృత్యాలతో వేదికపైకి ఆహ్వానించారు. మార్త కుటుంబ సభ్యులు తన తల్లి సిద్ధమ్మకు బట్టలను కానుకగా ఇచ్చి అందరి సమక్షంలో ఆశీర్వాదం పొందారు. సన్నాయి మేళాల మధ్య జ్యోతి ప్రజ్వలన చేసారు. మార్త సిద్ధమ్మ భర్త వాసుదేవ్ చిత్రపటానికి పూలమాలవేసి



నివాళులర్పించారు. తల్లి గొప్పతనాన్ని త్యాగాన్ని వివరిస్తూ మార్త జగదీశ్వర్ స్వయంగా రాసిన కవితను ఆవిష్కరించి చదివి వినిపించారు. మాతృమూర్తి విలువను తెలియజేస్తూ పాత సినిమా పాటలతో మార్త సిద్ధమ్మ కుటుంబ సభ్యులు నటించి రూపొందించిన ప్రత్యేకమైన రెండు పాటలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. మార్త వాసుదేవ్ మాట్లాడినట్లుగా ప్రత్యేకంగా రూపొందించిన ఏఐని విడుదల చేశారు. కార్యక్రమాలను పాల్గొని వీక్షించిన ప్రతి ఒక్కరూ హర్షద్వానాలతో అభినందనలు తెలిపారు. రాజపేట మండలంలోని 30 మంది ఆదర్శ రైతులను ఎంపిక చేసి వారికి బట్టలు ప్రత్యేక మెమెంటో తో సత్కరించారు. ఆరు గురు త్రివిధ దళాల సైనికులను ఆహ్వానించి వారిని కూడా ప్రత్యేక మెమొంటోతో సత్కరించారు. తల్లిదండ్రులను కనుపాపల చూసుకుని సేవలందిస్తున్న నలుగురు ఉత్తమ కుటుంబ సభ్యులను ఎంపిక చేసి వారిని మార్త వెంకటేష్ జగదీశ్వర్ సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. కన్నతల్లి మార్త సిద్ధమ్మకు కుమారులు వెంకటేష్, జగదీశ్వర్, కోడళ్లు కవిత, జయశ్రీ లు బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య పాదపూజ చేశారు. రైతు ను కాపాడుకోవాలని తనకు అవసరమైన సహాయ సహకారాలు ప్రతి ఒక్కరు అందించాలని ఈ సందర్భంగా మార్త వెంకటేష్ జగదీశ్వర్లు కోరారు. సైనికుల వల్లనే దేశ ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటున్నారని ఖిఖిజై జవాన్ జై కిసాన్ఖిఖి అంటూ నినదించారు. మార్త



సిద్ధమ్మ బంధువులు వెంకటేష్, నర్సింలు, అంజనమ్మ లతోపాటు పలువురు అర్చకులకు గురువులకు సత్కారం చేసారు. జీవన సాఫల్య పురస్కార మహోత్సవం పేరుతో మార్త సిద్ధమ్మ 75వ, జన్మదిన వేడుకలను అద్భుతంగా,ఆదర్శంగా నిర్వహించడాన్ని అభినందిస్తూ, కీర్తిస్తూ పలువురు ఉపన్యసించారు. అనంతరం తన తల్లి మార్త సిద్ధమ్మ ఆశీర్వాదాలు మరొకసారి తీసుకొని. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం సామూహిక భోజనాలు జరిగాయి. చివరగా డ్రై ఫ్రూట్ కేకును మార్త సిద్ధమ్మ చేతులకు మీదుగా కట్ చేయించారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓట్టింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 07,ప్రభాతవార్త:**

గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత పోలింగ్ జరిగే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మొదటి విడత పోలింగ్ జరిగే ఆరు మండలాల్లో భాగంగా యాదగిరిగుట్ట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లను గుర్తించి వారికి బ్యాలెట్ పేపర్ ఇవ్వాలని తిరిగి సదరు ఓటరు తన ఓటు బ్యాలెట్ పేపర్ ను బాక్సులో వేసే వరకు పిఓలు గమనించాలన్నారు.గ్రామ



పంచాయతీ ఎన్నికల్లో బాగంగా ఈ నెల 11న మొదటి విడత ఆరు మండలాల్లో జరిగే పోలింగ్ కేంద్రాలకు ముందు రోజు అవసరమైన మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఎక్కడ ఏర్పాటు చేశారని , డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అన్ని వసతులు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన మెటీరియల్ మొత్తం వచ్చిందా అని అడిగి తెలుసుకున్నారు.ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాలను పచ్చని తోరణాలు, తదితర అవసరమైన ఏర్పాట్లు చేసి మోడల్ పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కు మధ్యాహ్నం ఒంటి గంట వరకే సమయం ఉంటుందని తదుపరి రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా కొనసాగించాలని అన్నారు.ఓట్ల లెక్కింపులో చెల్లని ఓట్లను గుర్తించడంలో చాలా జాగ్రత్త వహించాలన్నారు. ఎక్కడ నిర్లక్ష్యం జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరీష్ నాయక్ ఎంపీడీవో నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు గెలిస్తేనే గ్రామాలు అభివృద్ధి : ఎమ్మెల్యే

**ఆలేరు, డిసెంబర్ 7,ప్రభాతవా**

గ్రామాలలో సర్పంచుల పాలన లేక రెండు సంవత్సరాలు దాటిపోవడంతో గ్రామీణ సమస్యలు పెరిగాయని, ఈ సంగతిని పరిగణనలోకి తీసుకుని తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించిందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. ఆదివారం ఆలేరు మండలంలోని రాఘవపురం, పటేల్‌గూడెం, గొలనుకొండ, గుండ్లగూడెం, శారజీపేట, కొల్లూరు, టంగుటూరు, తూర్పుగూడెం మంతపురి, శర్బన పురం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపుకోసం నిర్వహించిన ప్రచారం నిర్వహించచరూ. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సీఎంగా,



ఆలేరు నియోజకవర్గంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, గ్రామంలో కూడా కాంగ్రెస్ సర్పంచ్ ఉన్నట్లయితే రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే ఫండ్లు నేరుగా గ్రామానికి చేరతాయి. అప్పుడు మాత్రమే వేగవంతమైన గ్రామాభివృద్ధి సాధ్యమవుతుంది" అని తెలిపారు.అంతే కాకుండా గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని గ్రామ ప్రజలను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మం వెంకటస్వామి, జిల్లా నాయకులు పారునంది భాస్కర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, మాజీ ఎంపీపీ అశోక్, మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, మాజీ ఎంపీటీసీ ఆరె ప్రశాంత్, గ్రామ నాయకులు బండ్రు జాంగిర్, మాటూరు కృష్ణమూర్తి, దూసరి అంజయ్య, మేకల ఉపేందర్, జనగాం శ్రీపాల్ రెడ్డి, లగ్గాని మురళి, గాజుల దశరథ, సాగర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కుళ్ళ నర్సింహులు, ఎండీ సలీం, తదితరులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ సాయం

**రాజాపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

రాజపేట మండల కేంద్రానికి చెందిన పూస సురేష్ మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సాయం చేసి పరామర్శించారు. ఆదివారం వివరాలు చెబుతూ మృతుని కుటుంబానికి 8000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చింతల రవీందర్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సైబర్, క్రైమ్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**మోటకొండూర్, డిసెంబర్ 07, ప్రభాతవార్త;**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యాద గిరిగుట్ట రూరల్ సి ఐ శంకర్ గౌడ్ అన్నారు.ఆయన ఆదివారం రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం మోటకొండూరు మండలంలోని చాడలో సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం లో ఫ్రాడ్ కాపులి స్టాప్ అనే అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులకు మన పర్సనల్ డేటా షేర్ చేయొద్దని, తెలియని మోసపూరిత లింక్స్ ఓపెన్ చేయవద్దని, ఓటీపీలు ఎవరికి చెప్పవద్దని అన్నారు. ఎవరికైనా సైబర్ క్రైమ్ జరిగినట్లయితే 1930 నెంబర్ కి వెంటనే ఫిర్యాదు చేసి మోసం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటకొండూర్ ఎస్ ఐ అశోక్,పోలీస్ స్టేషన్ సిబ్బంది ,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిఇంటింటా ప్రచారం

**¯యాదగిరిగుట్ట,డిసెంబర్ 7,ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని రామాజీపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆరే మధు గౌడ్ ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పలు కాలనీలో వార్డు మెంబర్లతో సభ్యులతో కలిసి గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ఓటర్లను ఉంగరము గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి అరె మధు గౌడ్ ఓటును అభ్యర్థించారు. సర్పంచ్ అభ్యర్థి ఆరే మధు గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆశీస్సులతో రామాజీపేట గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతానని అదేవిధంగా యువత చెడు మార్గంలో నడవకుండా వారికి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తామని అన్నారు. గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తానని అన్నారు,గ్రామలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాను, ప్రజలకు ఏ అవసరం వచ్చిన ముందుండి వారి సమస్యల కోసం పోరాడుతానని వాగ్దానం చేశారు. ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు.వీరి వెంట పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న 58 మంది ఓటర్లు

**రాజాపేట డిసెంబర్ 7 ప్రభాతవా**

రాజపేట మండలంలో 58 మంది గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్నారు. ఆదివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సహాయ జిల్లా ఎన్నికల అధికారి కే. నాగవేణి ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఇంజనీర్ పి ఆర్ రిటర్నింగ్ అధికారిగా శ్రీనివాస్,, స్కూల్ అసిస్టెంట్ పోస్టల్ బ్యాలెట్ ప్రొసీడింగ్ అధికారిగా సుబ్బరాజు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎన్నికల పోలింగ్ సందర్భంగా విధులు నిర్వర్తిస్తున్న వారు ఈ పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్నారు.

# గ్రామాల్లో ఊపందుకున్న ప్రచారం

**ఉదయం ఆరు గంటలకే ఓటర్ల ఇంటి ముందు వాలిపోతున్న అభ్యర్థులు**
**తమ సొంత మేనిఫెస్టో ప్రకటించుకుని కరపత్రాల పంపిణీ**





తిరుమలగిరి డిసెంబర్ 7 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం ఊపందుకుంది. ఒక్కసారి. రెండుసార్లు ఇలా ఎన్నిసార్లు ఇంటి గుమ్మం తొక్కితే అంత బాగా గుర్తుంచుకుంటారన్న భావనతో అభ్యర్థు లు ప్రచారం ముమ్మరం చేశారు. 11న తొలి విడతలో జరుగుతున్న పంచాయతీల్లో మరో రెండు రోజులు గడువు మాత్రమే ఉండడంతో గెలుపు ప్రణాళికలు గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు రూపొందిస్తున్నారు. సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యం గ్రామాల్లో నెలకొన్న సమస్యలకు తాము మొదటి ప్రాధాన్యత ఇస్తామని, తమ సొంత మేనిఫెస్టో ప్రకటించుకుంటూ ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ప్రచారం సాగిస్తున్నారు. ఆలస్యమైతే జనాలు వ్యవసాయ పనులకు వెళ్తారని ఉదయం ఆరు గంటలకే వార్డు అభ్యర్థులు తమ వార్డుల్లో ప్రచారం చేస్తున్నారు. అంతేకాకుండా కొందరు అభ్యర్థులు వాట్సాప్ గ్రూపుల్లో మెసేజ్ లను పం పిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. కుల సంఘా లు, యువకులు, మహిళా సంఘాలు, ఇతర ప్రాం తాల్లో నివసిస్తున్న ఓటర్లపై ప్రత్యేక దృష్టి పెడు తున్నారు. ఉదయం ప్రచార సమయం లో తమ వెంట ఉన్న వారికి టిఫిన్లు భోజనాలు చేయిస్తున్నారు. సాయంత్రం సమయంలో ముఖ్య నాయకులకు విందులు సైతం పంపిణీ చేస్తున్నారు. కొంత మంది వార్డు సభ్యులు తమ వార్డుల్లో పురుషులకు మద్యం, మహిళలకు కూల్డ్రింక్ బాటిళ్ల బీర్లు అందిస్తున్నారు. అదే కాకుండా గ్రామాలలో ఎక్కడ చూసినా మద్యంతో ఓటర్లు ఊగుతూ కనిపిస్తున్నారు అధికారుల పరిరక్షణ లేకపోవడంతో ఏ గ్రామానికి వెళ్లిన విందులు వినోదాలు మద్యంతో ఊగుతూ ప్రచారాలు హోరు ఎక్కుతున్నాయి. రెండు రోజులలో జరిగే ఈ స్థానిక సంస్థలలో గ్రామాలలో మద్యం వీరులై పారుతున్న పోలీసులు ఎక్సైజ్ పోలీసులు నిమ్మకు నేరెత్తినట్లే హవారిస్తున్నారని స్థానికులలో చర్చించుకున్నారు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం కొరకు స్థానిక రాజకీయ నాయకులు మద్యం క్వార్టర్లు మరియు తంసపులతో ప్రచారాన్ని సాగించుకుంటూ వెళ్తున్నారు. ఇంకో రెండు రోజులు గ్రామాలలో ఎక్కడ చూసినా మద్య మత్తులోనే ఊగుతూ ఓటర్లు కనిపిస్తారు.

## కిరాణా అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

తిరుమలగిరి డిసెంబర్ 7 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని కిరాణం అసోసియేషన్ నూతన బాడీని ఎలక్షన్ పరిశీలకులు పాలపు చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నిక నిర్వహించారు నూతన అధ్యక్షునిగా బుస శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతన అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన కిరాణా అసోసియేషన్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కిరాణా అసోసియేషన్ సభ్యులకు ఏ ఆపతొచ్చిన నేను ముందుండి ప్రతి సభ్యునికి నా సహాయ సహకారాలు అందిస్తానని ఆయన చెప్పారు మన సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గుండా భాస్కర్ నవీన్ కందుకూరి శీను చేను వెంకన్న సోమ నాగయ్య బుద్ధ రామకృష్ణ సోమ వరప్రసాద్ ఉపేందర్ గంపేట సంతోష్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఫెసిలిటేషన్ కేంద్రాలలో హాజరై విధిగా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్.**

సూర్యాపేట, డిసెంబర్ 06, ప్రభాతవార్త:

మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల విధులకు కేటాయించబడిన ఉద్యోగులు ఈనెల 6 నుండి 9 వరకు సంబంధిత మండల కేంద్రాలలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రాలలో హాజరై విధిగా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో కోరారు. గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు గాను రాష్ట్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందని, అందువల్ల ఈనెల 11న మొదటి విడత ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు ముందస్తుగానే పోస్టల్ బ్యాలెట్ ద్వారా, వారిఓటును, తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. ఆత్మకూరు (ఎస్), జాజిరెడ్డిగూడెం ,నాగారం, నూతనకల్ ,మద్దిరాల, సూర్యాపేట, తిరుమలగిరి, మరియు తుంగతుర్తి మండలాలలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయని, ఈ ఎన్నికలలో విధులు నిర్వహించేందుకు నియమించబడిన ఉద్యోగులందరూ ఈ నెల 6 నుండి 9 వరకు సంబంధిత మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన స్పెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని పునరుద్ఘ ఘాటించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

**.ఎమ్మెల్యే మందుల సామేల్..**

నూతనకల్.. డిసెంబర్ 07 ప్రభాతవార్త..

స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అలాంటప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి మాతృమూర్తి జెన్నారెడ్డి గీతారెడ్డి ఇటీవల మృతి చెందగా వారి అన్న సమర్పణ కార్యక్రమానికి హాజరై గీతారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లి స్థానిక సంస్థల ఎన్నికలలో వార్డు, సర్పంచ్ ల స్థానాలన్నింటిని కైవసం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, సన్న బియ్యం పంపిణీ, ఉచిత బస్సు, రైతులకు రుణమాఫీ వంటి పథకాల అభివృద్ధి పనులను ప్రజలకు చేరవేయాలని, అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మస్కాపురం వెంకన్న, యాస యల్లారెడ్డి, కాసోజు మదనాచారి, అనుపమ్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పనుల అశోక్ యాదవ్, సోమిరెడ్డి, గుర్రం సత్యనారాయణ, లింగాల రామచంద్రయ్య, జలగం యాగానందం, అనంతుల నాగలింగం, లింగాల రాములు గుర్రం మల్లయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సూర్యాపేట వార్త

## చాకలి ఐలమ్మ విగ్రహా ప్రతిష్టకు భూమి పూజ



తిరుమలగిరి డిసెంబర్ 7 ప్రభాత వార్త

తిరుమలగిరి మండల కేంద్రంలో తిరుమలగిరి మండల రజక సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రజక సంఘం స్థలంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటు కోసం భూమి పూజ రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు నిర్వహించారు తిరుమలగిరి మండల కేంద్రంలో రజకులకు కేటాయించిన స్థలంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గత కొంతకాలంగా రజక సంఘం రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న నూతన కమిటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు పులిమామిడి సోమయ్య నరసయ్య భిక్షం దామెర శ్రీనివాస్ మల్లయ్య అమన గంటి సత్యం పరశురాములు నరేష్ యాకయ్య రజక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

తుంగతుర్తి . డిసెంబర్ 7. ప్రభాతవా



స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తుంగతుర్తి సి ఐ నరసింహారావు అన్నారు ఆదివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి మాట్లాడుతూ ప్రచార సమయంలో ఎలాంటి అల్లర్లకు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు పోలింగ్ రోజున కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టినట్టు తెలిపారు. సమస్యాత్మక గ్రామాలలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్య లు చేపడుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు క్రాంతి కుమార్, నాగరాజు సర్కిల్ పరిధిలోని సిబ్బంది పాల్గొన్నారు

## 18వ మహా పడి పూజలో శ్యామ్ గౌడ్

బీబీనగర్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన అరిగే వెంకటేష్ గురు స్వామి 18వ మహా పడి పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రంగ కృష్ణవేణి గోపాల్ గౌడ్, దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ దేశం శ్రీనివాస్ గౌడ్, చంద్రగాని కొండల్ గౌడ్, కడెం నర్సింహా, దేశం విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# దీక్ష దివస్ లో జర్నలిస్ట్ లు

.పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్న జర్నలిస్ట్

..స్వరాష్ట్ర ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చూపించింది జర్నలిస్టు

..హన్మకొండ బ్యూరో.డిసెంబర్ 7.

కేసీఆర్ దీక్ష దివస్ లో హన్మకొండ జర్నలిస్ట్ లు అప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.స్వరాష్ట్ర సాధన ఉద్యమం లో జర్నలిస్ట్ పాత్ర విశిష్ట మైనది అని ఆదివారం హన్మకొండ లోని బీ ఆర్ ఎస్ కార్యాలయం లో జరిగిన దీక్ష దివస్ కార్యక్రమం లో మాజీ ప్రభుత్వ విప్ వినయ్ భాస్కర్ నేతృత్వంలో జర్నలిస్ట్ లతో అయన పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడు తుభారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా పక్షాన కేసీఆర్ గారి దీక్షా దివస్ 11 రోజుల కార్యక్రమ నిర్వహణలో భాగంగా... జర్నలిస్ట్ మిత్రులతో మాట ముచ్చట కార్యక్రమాన్ని బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ...తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాలు జరిపిన పోరాటాన్ని, ఉద్యమ నేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష,




14 ఏండ్ల సుదీర్ఘ కాలం తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి అండగా నిలిచి... తెలంగాణోద్యమంలో తెలంగాణ కోసం తెలంగాణ జర్నలిస్టులని కలం కవాతు చేసి జర్నలిస్టందరికీ ధన్యవాదములు తెలిపారు ఎన్నో తెలంగాణ ఉద్యమ సంఘటనలకు జర్నలిస్ట్ లు సాక్ష్యం గా నిలిచారు తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్ట్ ల పాత్ర మరువలేనిది ఉద్యమానికి, నాటి టీఆర్ఎస్ పార్టీ కి ఉద్యమకారులను ప్రజలకు చేరువ చేసి, తెలంగాణ వాదాన్ని బలపరిచిందాంట్లో జర్నలిస్ట్ ల కృషి ఎంతో ఉంది సమాజంలో జరిగే మంచి చెడును, న్యాయం అన్యాయాలను ప్రజల ముందు నిష్పక్షపాతంగా ఉంచేది కేవలం మీడియా మాత్రమే అని అన్నారు

## సాయి ఈశ్వర చారి ఆశయ సాధన సభ తో ఘన నివాళి



డిసెంబర్ 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:తెలంగాణ బీసీ మహాసభ ఆధ్వర్యంలో బీసీ హక్కుల కోసం మరుడైన సాయి ఈశ్వర చారి ఆశయ సాధన సభ ప్రజా రౌండ్ టేబుల్ సమావేశం హనంకొండలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించడం జరిగింది.సాయిశ్వర చారి చిత్రపటానికి ప్రొఫెసర్ వెంకటనారాయణ, ప్రొఫెసర్ సారంగపాణి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుధీర్ , మాజీ తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, తెలంగాణ బీసీ మహాసేన రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతికుమార్ , కోకన్వీనర్ గొల్లపల్లి వీరస్వామి, బీసీ ఉద్యోగ సంఘాల అసోసియేషన్ కన్వీనర్ బుసిగొండ ఓంకార్, బీసీ సంఘాల నాయకులు వడ్డకొండ వేణుగోపాల్ గౌడ్, బుట్టి శ్యామ్, అడ్వకేట్ వివేక్, వేణుమాధవ్, సుధీర్, రామారావు, టీఆర్పి పార్టీ వరంగల్ అధ్యక్షుడు సంపత్ పటేల్, రామారావు, స్వర్ణకారుల జిల్లా అధ్యక్షుడు పానుగంటి శ్రీధర్, మైనార్టీ నాయకులు నయీమ్, అంజద్ మీర్జా , కత్తరశాల దామోదర్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ప్రొఫెసర్ వీరస్వామి, డాక్టర్ కూరపాటి రమేష్ ప్రొఫెసర్ రాములు, మల్లేశం, తదితరులు సాయి ఈశ్వర చారి యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ భవిష్యత్తులో బీసీలకు రాజ్యాధికారం సాధించి వారికి నివాళులర్పిస్తామని వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి బీసీకి ఓటు వేసి అత్యధిక స్థానాలు సాధించి సాయి ఈశ్వర చారి కి ఆ గెలుపును నివాళులుగా ఇద్దామని తీర్మానించారు, పార్లమెంటు శీతాకాల సమావేశంలో బీసీ బిల్లును ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ప్రైవేట్ బిల్లునున్న ఏర్పాటు చేసి బీసీ రిజర్వేషన్లను సాధించాలని రాజ్యాంగ సవరణ ద్వారా షెడ్యూల్ తొమ్మిదిలో అమర్చి రాజ్యాంగబద్ధంగా బీసీలకు హక్కులను సాధించే విధంగా పోరాటం ముందుకు సాగాలని త్వరలో 500 మందితో క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తామని సభ ఉమ్మడిగా ప్రతిపాదించింది. వివిధ రాజకీయ పార్టీలో ఉన్నటువంటి బీసీ ఎంపీలను, మంత్రులను, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను రాజీనామా చేసి ప్రత్యక్ష బీసీ ఉద్యమాలకు వచ్చి బీసీ హక్కులను సాధించాలని డిమాండ్ చేయడం జరిగింది. అందరూ కలిసికట్టుగా ఉంటేనే బీసీ ఉద్యమం ముందుకు సాగుతుందని మనం కోరుకున్న లక్ష్యాన్ని చేదించవచ్చని పలువురు మేధావుల అభిప్రాయపడ్డారు. పార్టీ విధివిధానాలు ఏది ఉన్నప్పటికీ కూడా తాను బీసీల కోసం ముందు ఉంటానని దాస్యం వినయ్ భాస్కర్ చెప్పడం జరిగింది, మేధావులు త్వరలో రాష్ట్రవ్యాప్త కార్యాచరణతో ఢిల్లీ మెడలు వంచైన బీసీలకు రావాల్సి నటువంటి రాజ్యాంగబద్ధమైన హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు. త్వరలో ఐక్య కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేసుకొని భవిష్యత్తు కార్యాచరణను రూపొందిద్దామని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి సాయి తేజ, జూగంటి రవీందర్, నలుబాల రవి కుమార్, నలుబోల సంజయ్, వివైప జిల్లా అధ్యక్షుడు నారాయణగిరి రాజు, కేదల ప్రసాద్, రాసూరి రాజేష్, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత మండలాల్లో ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ బ్యూరో: డిసెంబర్ 7.

హనుమకొండ జిల్లాలో రెండో విడతలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే ఐదు మండలాలకు ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో జిల్లాలో రెండో విడత మండలాల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసిన అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో రెండో విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే ఐదు మండలాలైన ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. రెండో విడత ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు(పీవో ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ) 789, ఇతర పోలింగ్ అధికారులు (ఒపివో )1154లను ఆయా మండలాలకు



కేటాయించినట్లు తెలిపారు. రెండో విడత మండలాలకు 1943మంది పీవో, ఒపివోలను కేటాయించగా, పోలింగ్ సిబ్బందికి భోజన వసతి కల్పించడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికలలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా బాధ్యతలు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే మొదటి విడత, రెండో విడత మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

మిర్యాలగూడ, డిసెంబర్ 7 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆదివారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. డీఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో తడకమల్ల, తక్కెళ్ళపాడు, యాదగిరిపల్లిలో పోలీసు బృందాలు ఫ్లాగ్ మార్చ్ జరిపి ప్రజలకు భరోసా కల్పించారు. ఎన్నికల్లో ఓటర్లు ప్రలోభాలకు, భయానికి లోను కాకుండా స్వేచ్ఛగా స్వతంత్రంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజలకు భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల నియమావళిని వివరించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్, ఎస్సై ఎం లక్ష్మయ్య, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, కానిస్టేబుళ్లు అరుణ పవిత్ర, నీలా, సుజాత, రమేష్, నాగయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం పరిశీలించారు. ముందుగా ఆలయంలో స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న షాపులు వంటి పలు ప్రదేశాలను సందర్శించి, పరిశీలించారు.

## వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో విష్ణు రెడ్డి పర్యటన




డిసెంబర్ 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో యువనేత పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణు రెడ్డి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 59వ డివిజన్ ఇందిరా నగర్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు, యువజన నాయకుడు విష్ణు రెడ్డి సందర్శించారు. శిబిరంలో జరుగుతున్న పరీక్షలను పరిశీలించి వైద్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. స్థానికులు ఈ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. తరువాత 31వ డివిజన్ శాయంపేట ఇందిరా నగర్లోని ఆగాపే బాప్టిస్ట్ చర్చ్ 25వ రజతోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమ నిర్వాహకులు విష్ణు రెడ్డి ని సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా డివిజన్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక అభిమానులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడి దుర్మరణం

ధర్మసాగర్ డిసెంబర్ 7(ప్రభాతవార్త):

ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు దుర్మరణం చెందిన సంఘటన శనివారం జరిగింది. ధర్మసాగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ల్యాగ రాజయ్య తండ్రి సాయిలు నివాసం ధర్మసాగర్ అను వ్యక్తి యొక్క కుమారుడు యోగేశ్వర్ అతని స్నేహితుడు శనివారం రోజున ద్విచక్ర వాహనంపై రాత్రి సమయం అందాద 12:30 గంటలకు ధర్మసాగర్ నుండి హనుమకొండకు వెళ్తూ ఉనికి చర్ల గ్రామం దాటిన తర్వాత వారు నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన గల కల్వర్టు లో పడిపోగా యోగేశ్వర్(21)గాయాలతో అక్కడికక్కడే మరణించడం జరిగిందని తన స్నేహితుడికి గాయాలు అయ్యాయని తెలిపారు.యోగేశ్వర్ తండ్రి రాజయ్య ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## నిజాయితీతో ఐఫోన్ ని తిరిగి ఇచ్చిన సాదిక్

## అభినందించిన హన్మకొండ సీఐ మచ్చ శివకుమార్




డిసెంబర్ 7, ప్రభాతవార్త,

హనుమకొండ టౌన్ :సోనియా అనే మహిళ తన ఫ్యామిలీతో నయిమ్ నగర్ ఏరియాలో షాపింగ్ కొరకు బైక్ పై వెళుతూ తన బ్యాగుతో పాటు తన 60,000 విలువ గల ఐ ఫోన్ ని పోగొట్టుకొనగా, రంగు బార్ దగ్గర పంచర్ షాప్ నడిపే సాదిక్ కు ఫోన్ దొరకగా, వెంటనే హనుమకొండ పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి సిఐ సమక్షంలో అట్టి మహిళ కు అప్పగించినాడు. సాదిక్ నిజాయితీ కి హనుమకొండ సిఐ మచ్చ

# బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను ఆదరించండి

**యాదగిరిగుట్ట డిసెంబర్7, ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా పెద్ద కందుకూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో గొంగిడి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గుండ్లపల్లి మంగమ్మ వెంకటేష్ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పెద్ద కందుకూరు గ్రామ ప్రజలును కోరారు .అలాగే వార్డు సభ్యులను కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ మాయమాటలు చెప్పి ప్రభుత్వంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు తుంగలో



తొక్కారనారు.వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళలకు ఇస్తానన్న 2500. రూపాయలు ఏమయ్యాయని అన్నారు.అదేవిధంగా కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఎక్కడ పోయిందని, రైతులు ఎరువుల కోసం నాన్న అవస్థలు పడుతున్న ఇంతవరకు రైతుబంధు ఊసే లేదని అన్నారు. వృద్ధులకు ఇస్తానన్న 4000 రూపాయల పింఛన్ ఏమైందని అన్నారు, గర్భిణీ స్త్రీలకు ఇచ్చే కిట్టు ఏమైందని ప్రశ్నించారు. బూటక వాగ్దానాలు చేసి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని,ఆడవారికి ఉచిత బస్సు పెట్టి మగవారి వద్ద నుండి డబుల్ రుసుములు వసూలు చేస్తున్నారు, అదే కెసిఆర్ హయాంలో 1200 కోట్లతో యాదాద్రి అభివృద్ధి చేస్తే చుట్టుపక్క రైతు భూములకు రెక్కలు వచ్చాయని, మరి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భూముల రేట్లు అమాంతం పడిపోయాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశిని అత్యంత వైభవంగా నిర్వహించాలి

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 07,ప్రభాతవార్త:**

ఈ నెల 30వ తారీఖున వస్తునటువంటి వైకుంఠ ఏకాదశి మహోత్సవం పురస్కరించుకొని ఏర్పాట్ల నిమిత్తము దేవస్థాన ఈ ఓ వెంకట్రావు, ప్రధాన అర్చకులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, దేవస్థాన అధికారులు,భద్రతా సిబ్బందిచే సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఏర్పాట్లు అత్యంత వైభవంగా నిర్వహించుటకు పలు సూచనలు జారీ చేసారు. ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఉదయం మొదలుకొని మధ్యాహ్నము 12 వరకు మాత్రమే ఉండెడిది. సామాన్య భక్తులందరికీ ఉత్తర ద్వార దర్శన భాగ్యం కలిగేలా ఈ సంవత్సరం ప్రత్యేకముగా ఉదయం నుండి రాత్రి వరకు భక్తులందరికీ కూడా ఉత్తర ద్వారము గుండా శ్రీ స్వామివారిని దర్శించుకొనుటకు అవకాశం కల్పించి తగు ఏర్పాట్లు గావించవలసినదిగా సంబంధిత అధికారులకు కార్యనిర్వహణ అధికారి ఆదేశములు జారీ చేసియున్నారు. ప్రస్తుత అర్చక సిబ్బందితోపాటు అదనముగా వైకుంఠ ఏకాదశి రోజు పారాయణ దారులు, అధ్యాపక స్వాముల చే విశేష సేవారాధన అలంకార స్వాములచే శోభాయమా నముగా శ్రీ స్వామి సేవ అలంకరణ గావించుటకు నిర్ణయింపబడినది. వైకుంఠ ఏకాదశి రోజున శ్రీ స్వామివారి ఆలయము



మరియు ఉత్తర ద్వారము పూల అలంకరణతో, మామిడి తోరణములతో అత్యంత సుందరముగా అలంకరించుటకు నిర్ణయించబడినది. ఉత్తర ద్వార దర్శనము చేసుకొను భక్తులకు, దాతలకు, ప్రముఖులకు ప్రత్యేకముగా ఉత్తర ద్వారం ముందు మాడవీధుల యందు సెక్టార్స్ ఏర్పాటు చేయుటకు ఇంజనీర్ అధికారులను కార్యనిర్వాహణ అధికారి గారు ఆదేశించి ఉన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ముందు రోజులలో ఆలయమంతా ఆలయ శుద్ధి కార్యక్రమము నిర్వహించాలని సంభందిత అధికారులకు చెప్పారు. ఆలయ గోపురములను దేదీప్యమానముగా వెలుగొందే విధంగా విద్యుత్ ఏర్పాట్లు గావించవలసినదిగా ఇంజనీరింగ్ విభాగం వారిని ఆదేశించారు. భక్తుల రద్దీ అధిక సంఖ్యలో ఉండే అవకాశం ఉన్నందున భక్తుల రద్దీ కి అనుగుణంగా ట్రాఫిక్ రెగ్యులేట్, భద్రతాపరమైన ఏర్పాట్లు గావించుటకు సిఎస్ఓ ఎస్ పి ఫ్ వారిని తగు ఏర్పాట్లు గావించవలసినదిగా ఆదేశించారు. శ్రీ స్వామివారి దర్శనానంతరం భక్తులందరికీ విశేషముగా పొంగలి ప్రసాదం అందజేయుటకు నిర్ణయించి ఉన్నారు. భక్తుల రద్దీ కనుగుణముగా త్వరగా దర్శనములు కల్పించుటకు క్యూలైన్స్ నిర్వహణ గాను సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించుటకు తెలియజేసి ఉన్నారు. భక్తుల సౌకర్యార్థం వైకుంఠ ఏకాదశి రోజున సుమారు 2000 మందికి అన్న ప్రసాద వితరణ గావించుటకు నిర్ణయింపబడినది.

## ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా

# ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం

**ఆలేరు, డిసెంబర్ 7,ప్రభాతవా**

ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని మాజీ డీసీసీబీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గొంగిడి మహేందర్ రెడ్డి విమర్శించారు. ఆదివారం ఆలేరు మండలం మంతపురి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన, ఇంటింటికి ర్యాలీ నిర్వహించి పార్టీ అభ్యర్థి కందుల శంకర్ కు ఓటు వేయాలని ప్రజలను కోరారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.ప్రజలకు చేసిన వాగ్దానాల్లో ఒక్కటైనా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదు. ప్రజలను మభ్యపెట్టడం, కాలయాపన చేయడం తప్ప నిజాయితీగా పనిచేసే చిత్తశుద్ధి ఆ ప్రభుత్వానికి లేదు అని ఆరోపించారు. జంగాల కాలనీలో కమ్యూనిటీ హాల్‌ను సగం కట్టి వదిలేశారు.గ్రామం లో ఇళ్లపైగా 11 కెవి తీగలు



ప్రజల ప్రాణాల మీద కత్తిలా వేలాడుతున్నా వాటిని తొలగించే ప్రయత్నం కూడా చేయలేదు. మహిళలకు నెలకు ..2,500 ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు దాని గురించి మాట మార్చేశారు. రెండేళ్ల అవుతున్నా గ్రామాలకు ఒక్క పైసా కూడా విడుదల చేయలేదు తులం బంగారంతో పాటు ..1.5 లక్షలు ఇస్తామని చెప్పారు, అది కూడా అమలు కాలేదు. పెన్షన్ ..3,000 చేస్తామని చెప్పారు, అదీ నెరవేర్చలేదు.మహిళలకు బస్సు ప్రయాణం ఉచితం అని చెప్పి, పైగా బస్సు చార్జీలను పెంచారు.ఈ ప్రభుత్వం చిత్తశుద్ధిలేని వాగ్దానాలతో ప్రజలను మోసం చేసింది. ఇలాంటి ప్రభుత్వానికి ఓటు అడిగే నైతిక హక్కే లేదు" అని విమర్శలు గుప్పించారు.ఈ కార్యక్రమం లో చెక్కిళ్ళ రవి, దంతూరి వెంకటేష్,పరుశరాములు చెక్క సూర్యం,లోడే రాజు,సత్యనారాయణ, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకున్న 65 మంది ఓటర్లు

**తుర్కపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవా ర**

_తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మండలంలో సర్పంచ్కు 65,వార్డు మెంబర్ కు 50 పోస్టల్ బ్యాలెట్ ను ఎలక్షన్ డ్యూటీ పడిన ఉద్యోగులు వినియోగించుకున్నారని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేజ్ 2 అధికారి బి.సత్యం, మాస్టర్ ట్రైనర్ నాగిరెడ్డి పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో 18వ మహా పడిపూజ ఉత్సవం.





**రాజాపేట, డిసెంబర్ 7 ప్రభాతవా**

రాజాపేటకు చెందిన శ్రీ పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్, ఎస్ వి గ్రూప్స్ బిల్డర్స్ ఎండి పుల్లూరు ఉపేందర్ గురుస్వామి ఆదివారం 18వ మహా పడిపూజ ఉత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా ఘనంగా నిర్వహించారు. ఎస్. వి. సెరేణి అపార్ట్ మెంట్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా సుమారు 600 అయ్యప్ప మాల ధారణ భక్తులు, వెయ్యి మంది భక్తులు పూజల్లో పాల్గొన్నారు. శ్రీ మహాశాస్త్ర సన్నిధి సేవా సమాజం ఆధ్వర్యంలో వేదమూర్తులు బ్రహ్మశ్రీ డాక్టర్ భార్గవ గురుస్వామి ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. గణపతి పూజతో ప్రారంభించి అయ్యప్ప స్వామి మహా పడిపూజను శాస్త్రోక్తంగా చేపట్టారు. స్వామివారికి అభిషేకాలు 18 మెట్లపై జ్యోతి ప్రజ్వలన చేశారు. శ్రీ స్వామి వారి శరణు ఘోషతో ప్రాంగణమంతా మార్మోగింది. రవి స్వామి మల్హారి స్వామి భక్తి పరవశంతో పాల్గొని అయ్యప్ప స్వామి సేవను మరింత శోభాయ మానంగా తీర్చిదిద్దారు. గణేష్ భజన సుబ్రహ్మణ్య భజనలు హరిహర నామస్మరణంతో దైవిక స్ఫూర్తిని మరింతగా నింపాయి. పాల్గొన్న భక్తులందరూ తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదం స్వీకరించారు. అయ్యప్ప మాలధారణ పాదపూజ చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## వాహన తనిఖీలు చేస్తున్న పోలీసు సిబ్బంది.



**యాదగిరిగుట్ట డిసెంబర్ 7, ప్రభాతవార్త**

:గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా యాదగిరిగుట్ట మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామ శివారులోని గోశాల వద్ద వాహన తనిఖీ చేసిన పోలీస్ సిబ్బంది. ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించామని, అలాగే మల్లాపురం గ్రామంలో ఓటర్లు భయభ్రాంతులకు గురి కాకుండా, అధైర్య పడకుండా ఉండేలా,మా యొక్క పోలీస్ సిబ్బందితో గ్రామంలో తిరుగుతూ పోలీస్ కవాత్ నిర్వహించామనీ టౌన్ సీఐ భాస్కర్ తెలిపారు.

## మండలంలో రాందాస్ నాయక్ సుడిగాలి పర్యటన

**వైరా రూరల్ డిసెంబర్ 7 (ప్రభాతవార్త)**

వైరా మండలంలో స్థానిక శాసనసభ్యులు రామదాసు నాయక్ మండలంలో సుడిగాలి పర్యటన చేశారు గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయాన్ని కాంక్షిస్తూ ఆయన పర్యటన సాగింది తాటిపూడి రెబ్బవరంగొల్లపూడి వల్లపురం పాలడుగు దాచాపురం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయాలకతీతంగా పారదర్శకతతో అమలుచేసి ఇచ్చామని దాదాపు వైరా మండలంలో 20 కోట్లకుపైగా అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు గ్రామాల అభివృద్ధి కి ప్రతి ఒక్కరూ సర్పంచ్ అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ శీలం వెంకట నర్సి రెడ్డి టి పి సి సి కార్యదర్శి కట్ల రంగారావు బొర్ర రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# మద్యం కోరల్లో స్థానిక ప్రజాస్వామ్యం

## నిబంధనలు కాగితాలకేనా?

*తిరుమలగిరి డిసెంబర్ 7 ప్రభాసవార్త.*

స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు.ఇవి స్థానిక పాలనను బలోపేతం చేసి, పౌరుల భాగస్వామ్యాన్ని పెంచే వేదికలు. కానీ, ప్రస్తుతం తెలంగాణ గ్రామాల్లో జరుగుతున్న స్థానిక ఎన్నికల ప్రక్రియను నిశితంగా పరిశీలిస్తే, బెల్టు షాపుల రాజ్యం ఈ పవిత్ర ప్రక్రియను కలుషితం చేస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. అన్ని జిల్లా అధికారులు, ఎక్సైజ్ శాఖ ఎంతటి కఠిన నిబంధనలు విధించినా, ఎన్నికల వేళ మద్యం నిల్వలు, విక్రయాలు ఉండకూడదని ఆదేశించినా క్షేత్రస్థాయిలో ఆ ఆదేశాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి. ప్రతి కిరాణా షాపు, ప్రతి చిన్న దుకాణం ఒక బెల్టు షాపుగా రూపాంతరం చెందిన వైనం, గ్రామీణ సమాజంలో మద్యం ఎంత లోతుగా పాతుకుపోయిందో తెలియజేస్తోంది. నియోజకవర్గంలోని ప్రజలు ఆరోపిస్తున్నారు.

### వ్యవస్థ వైఫల్యం.

మొదటి విడత ఎన్నికలు జరుగుతున్న గ్రామాలకు నిత్యం మద్యం తరలిపోతున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. ఈ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయలేకపోవడం వెనుక నిరక్ష్యం కంటే వ్యవస్థీకృత వైఫల్యమే ఎక్కువగా కనిపిస్తోంది.అన్నింటికీ మించి, బెల్టు షాపులన్నీ ఎక్సైజ్ శాఖ కనుసన్నల్లోనే కొనసాగుతున్నాయన్న బలమైన ఆరోపణ, వ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తోంది. 'పట్టుకునేది మేమే, పంపించేది మేము' అన్న ధోరణిలో కొందరు అధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శ అగ్నికి ఆజ్యం పోస్తోంది. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేయడానికి మద్యం కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, ఈ అక్రమ విక్రయాలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని తుంగలో తొక్కేస్తున్నాయి. నియంతను చేయవలసిన అధికారులే పరోక్షంగా సహకరిస్తున్నారని ప్రజలలో చర్చగా మారింది ఇప్పటికైనా ఇలాంటి అవస్థను కట్టుతం చేయాలని ఇక నియోగక ప్రజలు కోరుతున్నారు.

### ప్రశ్నార్థకంలో పారదర్శకత

ఎన్నికల నిబంధనలు కేవలం సామాన్య పౌరులకేనా? అక్రమ బెల్టు షాపుల నిర్వాహకులపై,అక్రమ మద్యం రవాణా చేసే వారికి సహకరిస్తున్న అధికారులపై ఎందుకు ఉక్కుపాదం మోపలేకపోతున్నారు? అనే ప్రశ్నలకు సమాధానం దొరకడం లేదు. కేవలం హెచ్చరికలు జారీ చేసి, ఒకటి రెండు చోట్ల నామమాత్రపు తనిఖీలు చేసి చేతులు దులుపుకోవడం ద్వారా, అక్రమ మద్యం ప్రవాహాన్ని అడ్డుకోవడం అసాధ్యం.ఈ ఎన్నికల పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత కేవలం ఎన్నికల సంఘంపై, పోలీసులపై మాత్రమే కాదు. ఎక్సైజ్ శాఖ తన బాధ్యతను మరింత పటిష్టంగా గుర్తించాలి. రాజకీయ నాయకులు, అక్రమ వ్యాపారుల ఒత్తిళ్లకు తలొగ్గకుండా, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

### యువత కీలక పాత్ర పోషించాలి.

ఈ ఎన్నికల సమయంలో గ్రామాలలో మద్యం పంపిణీకి అడ్డుకట్ట వేయడంలో యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువకులు, విద్యార్థులు కేవలం ప్రేక్షకుల్లా కాకుండా, ప్రజాస్వామ్య పరిరక్షకులుగా ముందుకు రావాలి. బెల్టు షాపుల అక్రమ కార్యకలాపాలను, మద్యం పంపిణీకి సంబంధించిన సమాచారాన్ని నిస్సంకోచంగా ఎన్నికల అధికారులకు, పోలీసులకు అందించాలి.మద్యం, డబ్బు ప్రలోభాలకు లొంగకుండా, ఓటు హక్కును వివేకంతో వినియోగించుకునేలా గ్రామ ప్రజలను, ముఖ్యంగా వృద్ధులను, మహిళలను చైతన్యం చేయాల్సిన బాధ్యత యువతపై ఉంది. యువతరం సంఘటితమైతే, ఏ రాజకీయ నాయకుడు కూడా మద్యం, డబ్బు ద్వారా ఓట్లను కొనుగోలు చేయలేడు. గ్రామాలలో ఎన్నికల కోసం ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడంలో యువకులది ప్రధాన పాత్ర ఉంటుంది. కానీ యువతనే తప్పుదారిన పట్టిస్తున్న రాజకీయ నాయకులపై చర్యలు ఉండవని ప్రజలు అంటున్నారు.

### మార్పు వైపు అడుగులు

ప్రస్తుత పరిస్థితుల్లో, గ్రామీణ ఎన్నికల పారదర్శకతకు మద్యం పెను సవాలుగా నిలుస్తుంది. మద్యం ఏరులై పారితే, అర్హులైన అభ్యర్థులు ఓడిపోవడం, కేవలం డబ్బు, మద్యం పంపిణీ చేయగలిగిన వ్యక్తులు గెలవడం జరుగుతుంది. ఇది స్థానిక పరిపాలన తీరును దెబ్బతీస్తుంది.కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్, ఎక్సైజ్ శాఖ తక్షణమే స్పందించాలి. గ్రామాల్లోకి మద్యం సప్లై పూర్తిగా అరికట్టాలి. బెల్టు షాపులపై విస్తృతస్థాయిలో, నిరంతరాయంగా దాడులు నిర్వహించాలి. అధికారుల నిరక్ష్యం లేదా ప్రమేయంపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేదంటే, ఈ స్థానిక సంస్థల ఎన్నికలు కేవలం మద్యం ప్రలోభాలకు వేదికగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. గ్రామాలలో పటిష్టమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలంటే, మద్యం కోరల నుండి ఎన్నికల ప్రక్రియను విముక్తం చేయాల్సిన అత్యవసరం ఉంది. ఈ దిశగా అధికారులు, తమ చిత్తశుద్ధిని ప్రదర్శించాలని నియోజకవర్గ ప్రజలు జిల్లా అధికారులను కోరుతున్నారు. ఇప్పటికైనా ఇలాంటి వ్యవస్థపై అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, డిసెంబర్ 06, ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి కోడ్ అమలులో ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 17వరకు,గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమలలో ఉంటుందని అప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని, అందువలన జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఫిర్యాదులు సమర్పించేందుకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# అర్వపల్లిలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ -స్వేచ్ఛగా ఓటు వేయండి

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 07 (ప్రభాత వార్త)**



జాజిరెడ్డిగూడెం మండలం కుంచమర్తి గ్రామంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో ఓటు హక్కు, ఎన్నికల నియమావళి పట్ల అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడుతూ "మేమున్నాం.. ఎవరినీ భయపడవద్దు. మీ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోండి" అని సీఐ సందేశం ఇచ్చారు.ఎన్నికలలో శాంతి భద్రతలు కాపాడుతూ, వివాదాలు, వర్గతగాదాలను నివారించడంలో భాగంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.అభ్యర్థులు, కార్యకర్తలు, గ్రామస్తులు హింసకు, తగాదాలకు దూరంగా ఉండి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు. .కార్యక్రమంలో నాగారం సర్కిల్ ఎస్సైలు సైదులు, చిరంజీవి, వెంకట్ రెడ్డి సహా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**



గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత పోలింగ్ జరిగే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.ఆదివారం మొదటి విడత పోలింగ్ జరిగేఖి 6ఖి మండలాల్లో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లను గుర్తించి వారికి బ్యాలెట్ పేపర్ ఇవ్వాలని తిరిగి సదరు ఓటరు తన ఓటు బ్యాలెట్ పేపర్ ను బాక్సులో వేసే వరకు పిఓలు గమనించాలన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బాగంగా ఈ నెల 11న మొదటి విడత ఖి6ఖి మండలాల్లో జరిగే పోలింగ్ కేంద్రాలకు ముందు రోజు అవసరమైన మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఎక్కడ ఏర్పాటు చేశారని , డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అన్ని వసతులు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన మెటీరియల్ మొత్తం వచ్చిందా అని అడిగి తెలుసుకున్నారు.ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.జిల్లాలో పోలింగ్ కేంద్రాలను ( పచ్చని తోరణాలు, తదితర అవసరమైన ఏర్పాట్లు చేసి మోడల్ పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కు మధ్యాహ్నం ఒంటి గంట వరకే సమయం ఉంటుందని తదుపరి రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా కొనసాగించాలని అన్నారు.ఓట్ల లెక్కింపులో చెల్లని ఓట్లను గుర్తించడంలో చాలా జాగ్రత్త వహించాలన్నారు. ఎక్కడ నిరక్ష్యం జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గణేష్ నాయక్, ఎంపీడీవో నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**మిర్యాలగూడ, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆదివారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. డీఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో తడకమల్ల, తక్కెళ్ళపాడు, యాదగిరిపల్లిలో పోలీసు బృందాలు ఫ్లాగ్ మార్చ్ జరిపి ప్రజలకు భరోసా కల్పించారు. ఎన్నికల్లో ఓటర్లు ప్రలోభాలకు, భయానికి







లోను కాకుండా స్వేచ్ఛగా స్వతంత్రంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజలకు భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల నియమావళిని వివరించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్, ఎస్సై ఎం లక్ష్మయ్య, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, కానిస్టేబుళ్లు అరుణ పవిత్ర, నీలా, సుజాత, రమేష్, నాగయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,
సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు, ఆత్మకూర్ ఎస్

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364